

2వ పేజీలో...

రాజస్థాన్ నుంచి

# సోనియా నామినేషన్

న్యూఢిల్లీ, : ప్రపంచానికి పచ్చని, స్వచ్ఛమైన, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. యూఏఈ లో రెండ్రోజుల పర్యటనలో భాగంగా బుధవారం రెండోరోజు మోడీ పర్యటన కొనసాగుతోంది. దుబాయ్‌లో జరిగిన ప్రపంచ ప్రభుత్వ సదస్సులో మోడీ ప్రసంగించారు. ప్రపంచానికి స్వచ్ఛమైన, ఆకుపచ్చ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని మోడీ నొక్కిచెప్పారు. అలాగే ప్రపంచానికి అంటువ్యాధులు లేని ప్రభుత్వాలు అవసరమని స్పష్టం చేశారు. భారతదేశంలోని ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని చెప్పుకొచ్చారు.

2వ పేజీలో...



భారత్‌లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని

# విశ్వసిస్తున్నారు

- బీజేపీ నిబద్ధతపై ప్రజలకు నమ్మకం ఉంది
- ప్రపంచ ప్రభుత్వ సదస్సులో మోడీ కీలకోపన్యాసం
- యూఏఈలో రెండోరోజు మోడీ పర్యటన

వాషింగ్టన్: ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా ఓడిపోయే ప్రసక్తే లేదని టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. ఒకవేళ ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ ఈ విషయంలో వెనక్కి తగ్గితే ఆయనను హతమార్చే అవకాశం ఉందని చెప్పారు. దీంతో ఈ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటారన్నారు. ఆ మేరకు ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. 'ఎక్స్' స్పేసెస్ వేదికపై రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులతో జరిగిన చర్చలో సోమవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ ఆయన ఇటువంటి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో తనని చాలా మంది విమర్శిస్తున్నారని మస్క్ వాపోయారు.

2వ పేజీలో...



ఉక్రెయిన్‌లో ఓడిపోతే పుతిన్‌ను

# హతమారుస్తారు

టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్



రాజ్యసభకు

2వ పేజీలో...

# రేణుక చౌదరి

## తెలంగాణ రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రకటించింది. రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్‌కు ఏఐసీసీ అవకాశం ఇచ్చింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. దీంతో పెద్దల సభలోకి యువకుడు అనిల్ కుమార్ యాదవ్ అడుగుబెట్టనున్నారు. అయితే.. వివిధ రాష్ట్రాల లో ఫిబ్రవరి 27న జరగనున్న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను అధికారికంగా విడుదల చేసింది . సోనియా గాంధీ, డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, అభిషేక్ మను సింఘ్వి, చంద్రకాంత్ హండోర్, అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్, అశోక్ సింగ్, రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ వంటి కీలక వ్యక్తులతో సహా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నామినేషన్లను ధృవీకరించింది. రాజస్థాన్ నుండి సోనియా గాంధీ, బీహార్ నుండి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వి, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హందోరే నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: నల్గొండ సభలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్ర ముఖ్య మంత్రిని పట్టుకుని ఏం పీకనీకి పోయినావ్ అని కేసీఆర్ ఎలా అంటారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు భాష గురించి తెగ బాధపడుతు న్నారని.. సీఎంగా.. ఎంపీగా.. ఎమ్మెల్యేగా సుదీర్ఘ అనుభవం ఉన్న కేసీఆర్ కు.. ఒక సీఎం గురించి ఎలా మాట్లాడాలో తెలియదా అని నిలదీశారు. మొన్నటి ఎన్నికల్లో కేసీఆర్ ప్యాంట్ ఊడబీకారని.. ఇప్పుడు చొక్కా అంగీ ఊడబీకితాం అంటూ ఘాటుగా రిప్లయ్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు కోట్ల మంది ఓట్లు వేస్తే సీఎం అయ్యానని.. అలాంటి సీఎంను పట్టుకుని ఏం పీకనీకిపోయినావ్ అంటూ కేసీఆర్ అహంకారంతో మాట్లాడుతు న్నాడంటూ విరుచుకుపడ్డారు రేవంత్ రెడ్డి. మేడిగడ్డ ప్రాజెక్టు మేడిపండుగా కూలిపోతే.. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా.. బాధ్యత లేదా అని ప్రశ్నించారు.



2వ పేజీలో...

# కేసీఆర్ చచ్చినపాము..

## త్వరలో ఆ చొక్కా అంగీ ఊడపీకుతాం

# సీఎం రేవంత్



## మాతృభాషను రక్షించుకోవాలి

తల్లిదండ్రులు పిల్లలకు మాతృభాషను నేర్పించాలి
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: ప్రతి ఒక్కరు తమ మాతృభాషను రక్షించుకోవాలని ఇంగ్లీష్ పై మోజు ఉండాలి కానీ తమ మాతృభాషను చంపుకోకూడదని అందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాషను విధిగా నేర్పించి మాతృభాషను రక్షించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వసంత పంచమి( శ్రీ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకొని అంబర్పేట లోని మహంకాళి ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి తమ మాతృభాషను రక్షించుకోవాలని ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలకు మాతృభాషను నేర్పించాలని ఇతర భాషలపై మోజు పెంచుకోవాలి తప్ప తమ మాతృభాషను చంపుకోకూడదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా కేంద్రప్రభుత్వం మన దేశంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఇంకా నెలకొని ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక సంస్థలు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా దేశంలో నిరక్షరాస్యతను పారద్రోలి అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని అందులో ప్రాంతీయ భాషలకు కూడా ప్రాధాన్యాన్ని కల్పించడం జరిగిందని ఎవరైనా తమకు నచ్చిన మాతృ భాషలో చదువుకోవచ్చు పరీక్షలను రాయవచ్చని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి జన్మదినం సందర్భం 108 కలశాల జలాలతో అభిషేకం చేశారు. పద్మశాలి సంఘం తరఫున అందజేసిన చేనేత పట్టువస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఢిల్లీ శివార్లలో టెన్షన్

2వ పేజీలో...

# వాతావరణం

## రైతులపై మరోసారి టియర్ గ్యాస్ ప్రయోగం

న్యూఢిల్లీ, : దేశ రాజధాని ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో రైతులు నిరసనలు దిగారు. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ నిరసన కార్యక్రమానికి మంగళవారం అర్ధరాత్రి తాత్కాలిక విరామం ప్రకటించారు. మంగళవారం ఢిల్లీ సరిహద్దు ప్రాంతానికి రైతులు చేరుకున్నారు. రాత్రంతా రహదారులపైనే ఉన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు తగ్గేదిలేదంటున్నారు. బుధవారం రాజధానిలోకి ఎంటర్ అవుతామని రైతు నేతలు స్పష్టంచేశారు. ఇప్పటికే ఆందోళనలు చేస్తున్న వారికి మద్దతుగా భారీగా రైతులు వస్తారని వార్తల నేపథ్యంలో పోలీసులు బందోబస్తును మరింత పటిష్టం చేశారు. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.



2వ పేజీలో...

## వైసీపీలో మొదలైన సంప్రదింపుల పర్వం

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: ఓ వైపు రాజ్యసభ ఎన్నికలు.. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తమవ్వాల్సిన సమయంలో.. టికెట్లు కోల్పోయిన ఎమ్మెల్యేల అసంతృప్తి వైకాపా పెద్దలకు ఇబ్బందికరంగా మారింది. రాజ్యసభకు సంబంధించి రాష్ట్రంలో మూడు ఖాళీలకు జరుగుతున్న ఎన్నికల్లో వైకాపా ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దించింది.



బీజేపీ తో పొత్తు కోసం..

# ఎందుకీ పెంపర్లాట!

డిల్లీ: ప్రధాని మోడీ ఇప్పుడు దేశంలోనే అత్యంత శక్తివంతమైన నేత. పదేళ్ళ క్రితం ప్రధాని పదవిని అలంకరించిన నాటి నుంచి ఆయన అంతకంతకు శక్తివంతుడవుతున్నారు. ఇదే సమయంలో ఇంటా బయట ఆయనంటే గిట్టని నాయకుల మనుగడ ప్రశ్నార్థకంగామారుతోంది. ఈ జాబితాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారనేది బహిరంగ రహస్యం. ఒకప్పుడు తనను అరెస్ట్ చేస్తా అన్న చంద్రబాబును మెడీ అంత సులభంగా మరిచిపోరు. కానీ కొన్ని రాజకీయల లెక్క దృష్ట్యా 2014 లో బాబుతో కలిసి మోడీ ఎన్నికలకు వెళ్లారు. నిజానికి అప్పుడే పక్కన పెట్టాలి.

2వ పేజీలో...

## భారతీయ కుటుంబం అనుమానాస్పద మృతి



2వ పేజీలో...

స్పందన రాకపోవడంతో స్థానికులతో కలిసి అధికారులకు సమాచారం అందించారు. ఇంట్లోకి వెళ్లే అన్ని డోర్స్ మూసే ఉన్నా.. ఒక కిటికీ మాత్రం తెరిచి ఉంది. దాని ద్వారా అధికారులు ఇంట్లోకి ప్రవేశించారు. బాత్‌రూమ్‌లో దంపతుల మృతదేహాలు కనిపించాయి. వారి బాడీపై బుల్లెట్ గాయాలున్నాయి. సమీపంలోని 9 ఎంఎం గన్, మ్యాగ్జయిన్ స్వాధీనం చేసుకున్నారు. బెడ్రూంలో పిల్లల డెడ్ బాడీలు కన్పించాయి. వారి బాడీలపై ఎలాంటి గాయాలు

మాసాచుసెట్స్ లోని 5 మిలియన్ డాలర్ల మాన్షన్ హౌజ్ లో భారత సంతతికి చెందిన దంపతులు వారి టీనేజ్ కూతురితో కలిసి నివసించేవారు. ఇటవలే ఆ సంపన్న కుటుంబం మొత్తం ఇలాగే అనుమానాస్పద మృతి చెందింది. దీంతో ఈ కేసును కూడా అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నారు అధికారులు. కేరళ కుటుంబం అనుమానాస్పద మృతి కేసును శాన్ మాటియో కౌంటీ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో స్వాధీనం చేసుకుంది.

# బీజేపీ తో పొత్తు కోసం ఎందుకీ పెంపర్లాట!

**మొదటిపేజీ తరువాయి...**

కానీ ఎందుకనో, ఎవరి ప్రోద్బలమో, వత్తిడో, మొత్తానికి కలిసి వెళ్లారు. దాని నుంచి చంద్రబాబు బాగానే లాభపడ్డారు. ఆంధ్రలో కమలం పార్టీకి తనకంటూ పెద్దగా బలం లేదు. కానీ దానితో పొత్తున్న ప్రధాన పార్టీ గెలుపు అవకాశాలను అది మెరుగుపరుస్తుంది. 2014లో అదే జరిగింది. కానీ మోడీ వ్యవహార శైలి ఏమిటి అనేది తరువాత అర్థమైంది బాబుకు. దాంతోచంద్రబాబు, అయన రాజకీయ పార్ట్నర్ పవన్ కళ్యాణ్ భాజపా మీద విరుచుకుపడి బంధాన్ని తెంచుకున్నారు. ఐతే, వారు ఊహించని విధంగా 2019లో జగన్ సిఎమ్ అయ్యారు. మోడీ వద్దనుకంటే జగన్ వచ్చాడు. దాంతో పవన్ మళ్లీ బీజీపీతో భాయి భాయి అంటూ చేయి కలిపారు. బాబు కేసుమాత్రంఅప్పటి నుంచి బీజేపీ వద్ద పెండింగ్‌లో ఉంది. చంద్ర బాబును భాజపాకు మళ్లీదగ్గరకు చేసేందుకే పవన్ చేయని ప్రయత్నం లేదు. కానీ, గడచిన నాలుగున్నర ఏళ్లలో బీజేపీ కేంద్ర నాయకత్వం –జగన్ మధ్య కెమిస్ట్రీ బ్రహ్మాండంగా ఉంది. అందువల్ల బాబుతో కలిసే అవసరం బీజేపీకి ఏమాత్రం కనిపించలేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి మారింది. జగన్‌కు గడ్డుపరిస్థితులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే గెలిచినా ఓడినా జగన్ కేసుల భయంతో మోడీకి దూరంగా వెళ్లరు. మోడీ మళ్లీ అధికారం లోకి వస్తారు. అందువల్ల జగన్ మోడీతోనే వుంటారు. కానీ మోడీ పవర్ లోకి రావడంతో కాస్త అటు ఇటు ఏమన్నా అయితే ఆ చాన్స్ కూడా తీసుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదు. బెంగాల్ లో మమత ను కాంగ్రెస్ తెగ్గొట్టారు. బీహార్ లో కూడా అదే జరిగింది. ఇప్పుడు ఏపీ వంతు. చంద్రబాబు ప్రస్తుత కాంగ్రెస్ కూటమిలో లేరు. కానీ ఎన్నికల తరువాత ఏం జరుగుతుందో తెలియదు. అందుకే ముందే దగ్గరకు తీసే అలోచనలో బీజేపీ నాయకత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. మొత్తం మీద ఇన్నాళ్లూ మోడీని వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం కేడర్ ఇప్పుడు దానికి మద్దతుగా నిలవక తప్పదు. స్టీల్ ప్లాంట్ అమ్మేస్తున్నారని, రాజధాని రైల్వే లైన్ కు వెయ్యి రూపాయలు ఇచ్చారని మండిపడిన నోటితోనే ఇప్పుడు ప్రజలను బీజేపీ కోసం ఓటు అడగక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ కలయిక ఇప్పుడు బాబుకు ఏ మేరకు మేలు చేస్తుంది అనేది ప్రశ్నార్థకమే!

## రాజస్థాన్ నుంచి సోనియా నామినేషన్

**మొదటిపేజీ తరువాయి...**

జైపూర్, : కాంగ్రెస్ రాజ్యసభ ఎన్నికలకు సిద్ధమైంది. ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఈ జాబితాలో సోనియా గాంధీ కూడా ఉన్నారు. అమె తెలంగాణలో లోక్‌సభకు పోటీ చేస్తారన్న వార్తలు వచ్చినా...అమె రాజ్యసభకు పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది. రాజస్థాన్ నుంచి సోనియా బరిలోకి దిగుతున్నారు. అమెతో పాటు బిహార్ నుంచి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి శ్రీ అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండోర్‌ని అభ్యర్థులుగా ప్రకటించారు. త్వరలోనే తెలంగాణ నుంచి అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి. సోనియా గాంధీ ఇప్పటికే రాజస్థాన్ నుంచి నామినేషన్ వేశారు. జైపూర్ నుంచి అమె నామినేషన్ వేసినట్టు ప్రకటించారు. ఈ సమయంలో సోనియాతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉన్నారు. 1998 నుంచి 2022 వరకూ సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టారు. ఐదు సార్లు లోక్‌సభ ఎంపీగా గెలిచారు. ఫిబ్రవరి 27వ తేదీన మొత్తం 56 సీట్లకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌తో మన్మోహన్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా రాజ్యసభ సభ్యత్వ గడువు ముగిసిపోనుంది. వీరితో పాటు మరో 9 మంది కేంద్రమంత్రుల సభ్యత్వమూ ముగిసిపోతుంది. వీళ్లలో అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రదాన్, భూపేంద్ర యాదవ్, మన్‌సుఖ్ మాండవీయ ఉన్నారు. ఫిబ్రవరి 8వ తేదీనే నామినేషన్ ప్రక్రియ మొదలైంది. ఫిబ్రవరి 15వ తేదీతో నామినేషన్‌ల స్వీకరణ గడువు ముగిసిపోతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 20 ఆఖరు తేదీ. ఫిబ్రవరి 27వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఈ ఓటింగ్ కొనసాగుతుంది.

## రాజ్యసభకు రేణుక చౌదరి

**మొదటిపేజీ తరువాయి...**

ప్రముఖ రాజకీయ నాయకురాలు, అమె ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు పదే పదే ఎన్నికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్–మేలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ నామినేషన్లు వచ్చాయి. 2018లో బీహార్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అఖిలేష్ ప్రసాద్ సింగ్, ప్రస్తుతం డిసెంబర్ 5, 2022 నుంచి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వీ పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంలో సామాజిక న్యాయ శాఖ మాజీ మంత్రి చంద్రకాంత్ హందోరే మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. అదనంగా, కాంగ్రెస్ కర్ణాటక నుండి అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్‌లను నామినేట్ చేసింది. మధ్యప్రదేశ్ నుండి అశోక్ సింగ్, తెలంగాణ నుండి రేణుకా చౌదరి, %వీ% అనిల్ కుమార్ యాదవ్ పేర్లు ఖరారయ్యాయి.. నామినేషన్ పత్రాల దాఖలుకు చివరి రోజు ఫిబ్రవరి 15, ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 27న వెల్లడికానున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో సహా 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్‌కు గడువు విధించింది ఎన్నికల సంఘం.. ప్రస్తుత రాజ్యసభ ఎంపీల పదవీకాలం ఏప్రిల్‌తో ముగియనుంది.

## ఉక్రెయిన్‌లో ఓడిపోతే పుతిన్‌ను హతమారుస్తారు

**మొదటిపేజీ తరువాయి...**

కానీ, వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. ఉక్రెయిన్‌లో రష్యా ఓడిపోయే అవకాశమే లేదన్నారు. ఇంకా ఉక్రెయిన్ గెలుస్తుందనుకోవడం ఆ దేశానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదన్నారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగడం వారికే నష్టమన్నారు. అమెరికా తాజాగా ప్రకటించిన అర్థిక సాయం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. తనపై వస్తున్న విమర్శల గురించి మాట్లాడుతూ.. రష్యాను అణచివేయడానికి తమ కంపెనీల కంటే మరేవీ గొప్పగా పనిచేయలేదని మస్క్ అన్నారు. ఉక్రెయిన్‌కు స్పేస్‌ఎక్స్ స్టార్‌లింక్ సేవలను అందిస్తోందని గుర్తుచేశారు. రష్యాకు వ్యతిరేకంగా కీవ్ సమాచార వ్యవస్థలో ఇప్పుడు అది కీలకంగా మారిందన్నారు. రష్యా అంతరిక్ష వ్యాపారాల నుంచి స్పేస్‌ఎక్స్ దూరం జరిగిందని తెలిపారు. రెండువైపులా ప్రాణనష్టాన్ని నిలువరించడమే తన లక్ష్యమన్నారు. మరోవైపు రష్యాలో పుతిన్‌ను గద్దె దించాలనుకునేవారు అయన స్థానంలో ఎవరిని కోరుకుంటున్నారని ప్రశ్నించారు. రాబోయేవారు శాంతికాముకులు అయ్యుంటారని ఎలా ఆశిస్తారన్నారు. వారు మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం లేకపోలేదన్నారు. ఉక్రెయిన్, ఇజ్రాయెల్, తైవాన్‌లకు 9,530 కోట్ల డాలర్ల సహాయం అందించడానికి ఉద్దేశించిన బిల్లును అమెరికా సెనెట్ మంగళవారం అమోదించింది. ఇందులో 6,000 కోట్ల డాలర్లను ఒక్క ఉక్రెయిన్‌కే ఇస్తారు. ఈ సహాయాన్ని ప్రతిపక్ష రిపబ్లికన్లు వ్యతిరేకిస్తున్నందున బిల్లు చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉంది. చివరకు 22 మంది రిపబ్లికన్లు పాలక డెమోక్రాట్లతో చేతులు కలపడంతో సెనెట్‌లో బిల్లు 70–29 ఓట్లతో నెగ్గింది.

## ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం

**మొదటిపేజీ తరువాయి...**



శంభు సరిహద్దు గ్రామాల వైపు హెవీ వెహికల్స్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. రోడ్డుపై కందకాలు తవ్వి వాహనాలను నిలువరిస్తున్నారు. మరోవైపు ఢిల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. హస్తినలో ఆంక్షలతో సాధారణ జనం ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రైతుల అందోళనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. వారి డిమాండ్లపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని రైతులను కోరారు. మరోవైపు రైతు సంఘాల నేతలను చర్చలకు కేంద్రం ఆహ్వానించింది. వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర రైతుల నిరసనలపై రియాక్ట్ అయ్యారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ చలో చేపట్టిన రైతులను అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తారని వార్తలు వస్తున్నాయని.. వాళ్లు నేరస్థులు కాదన్నారు. అన్నదాతలతో చర్చలు జరపాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ మద్దతుగా నిలిచింది. 'ఢిల్లీ చలో' కార్యక్రమానికి సపోర్ట్ చేసింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు స్మాల్ బ్రేక్ ఇచ్చింది. రాహుల్ గాంధీ ఢిల్లీ సరిహద్దుల్లో ఉన్న రైతులను కలుస్తారని కాంగ్రెస్ ప్రకటించింది.

పుదుచ్చేరి, : పీచు మిఠాయిని ఇంగ్లిష్‌లో కాటన్ క్యాండీ అని పిలుస్తారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ దీన్ని ఇష్టంగా తింటారు. అయితే కాటన్ క్యాండీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుందని తాజా అధ్యయనాల్లో వెలుగులోకి వచ్చింది. తాజాగా పుదుచ్చేరి ప్రభుత్వం దీనిపై నిషేధం విధించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అసలింతకీ పీచు మిఠాయి తింటే కలిగే అనర్థాలు ఏమిటీ? ఓ రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఏకంగా బ్యాన్ చేసిందంటే అసలేం జరిగి ఉంటుంది? ఆ విషయాలు మీ కోసం.. కాటన్ క్యాండీని వివిధ ప్రాంతాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తుంటారు. దీనికి ఫెయిరీ ఫ్లాస్', 'బుద్ధి కే బాల్' అనే పేర్లు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో దీన్ని పీచు మిఠాయి అంటారు. కాటన్ క్యాండీ అనేది ఒకరకమైన చక్కెరతో తయారు చేస్తారు. ఇది షుగర్ సిరప్ నుండి తయారవుతుంది. మిషన్‌లో ఒక చిన్న రంధ్రం ద్వారా పోగులు పోగులుగా బయటకు వస్తుంది. వీటిని ఒక కర్రపై సేకరించి వివిధ అకృతుల్లో కాటన్ క్యాండీ అందిస్తారు. వివిధ రంగులలో తయారు చేసే ఈ పీచు మిఠాయి దూది పింజలా, రుచికి తియ్యగా ఉంటుంది.అయితే కొందరు వ్యాపారులు లాభాలకు ఆశపడి కాటన్ క్యాండీని అత్యంత విషపూరిత రసాయనాలతో తయారు చేస్తున్నారు. పుదుచ్చేరిలో అనేక దుకాణాలు 'రోడమైన్ బి' అనే విషపూరితమైన రసాయనాలతో ఈ మిఠాయిని తయారు చేస్తున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు కాటన్ క్యాండీ శాంపిల్స్‌లో రోడమైన్–బి అనే విష పదార్థం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వీటిని విక్రయించే దుకాణాలను తనిఖీ చేయాలని పుదుచ్చేరి అధికారులను ఇటీవల పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశించారు. ఈ క్రమంలో కొన్ని షాపులకు సీల్ వేశారు. కాటన్ క్యాండీ నమూనాల్లో విషపూరితమైన పదార్థాలు కనిపించిన షాపులన్నింటినీ సీజ్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ హెల్త్ ప్రకారం..అనేది రసాయన సమ్మేళనం. దీనిని వివిధ రంగుల్లో వినియోగిస్తారు. దీనిని ఆహారం ద్వారా తీసుకుంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కాలేయం కూడా దెబ్బతింటుంది. దీని అధిక వినియోగం విషంతో సమానం. అలాగే అధిక చక్కెర కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. ఇది హైపర్యాక్టివిటీకి దారి తీస్తుంది. ఇది పిల్లలలో మూడ్ స్వింగ్‌లకు దారి తీస్తుంది. అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. అంతేకాకుండా దీనిలోని తీపి దంతాల ఆరోగ్యంపై హానికరమైన ప్రభావం చూపుతుంది. దీనిలో ఉపయోగించే కృత్రిమ రంగులు పిల్లలలో అలెర్జీలకు కారణమవుతాయి. చర్మంపై దద్దుర్లు, జీర్ణశయాంతర, శ్వాస సమస్యలు తలెత్తుతాయి.

# అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్రా' ముగింపు వేడుకలు

**సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన సీఎం జగన్**

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా వేడుకలు విశాఖ వైఎస్‌అర్ స్టేడియంలో అట్టహాసంగా ముగిసాయి. ముగింపు వేడుకల సంబరాలు అంబరాన్ని తాకాయి. లేజర్ షో ఆకట్టుకుంది. ముగింపు వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం జగన్ తిలకించారు. వివిధ విభాగాల్లో కళాకారులు నృత్య ప్రదర్శన చేశారు. ఇక ఈ వేడుకలో సీఎం జగన్ తో పాటు పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సభలో ఆడుదాం ఆంధ్రాకు సంబంధించిన ప్రత్యేక గీతాన్ని స్టేడియంలో ప్లే చేశారు. ముగింపు వేడుకలకు సీఎం జగన్ హాజరయ్యారు. విశాఖ– ఏలూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ను సీఎం జగన్ వీక్షించారు. వేదికపై నుంచి సీఎం జగన్ క్రికెట్ మ్యాచ్ ను తిలకిస్తూ చప్పట్లు కొట్టి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన టీమ్స్‌కు స్వయంగా సీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆడుదాం ఆంధ్రా టోర్నీలో బాగా ఆడిన ప్లేయర్స్ ను జాతీయ స్థాయిలో పొత్సహిస్తున్నట్లు చెప్పారు సీఎం జగన్. మట్టిలోని మాణిక్యాలను సానపట్టగలిగితే అంతర్జాతీయ తీసుకెళ్లొచ్చన్నారు సీఎం. ఇకపై ప్రతీ ఏటా "ఆడుదాం ఆంధ్రా" టోర్నీని నిర్వహిస్తామని సీఎం జగన్ ప్రకటించారు. గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకు ఏపీ ప్రభుత్వం 'ఆడుదాం' ఆంధ్రా అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పటికే వివిధ దశలో విజయం సాధించిన వారికి ఈనెల9న నుంచి 13 వరకు ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించారు. అందుకు ముందు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయినుంచి ఈ పోటీలు సాగాయి. వివిధ క్రీడల్లో మొత్తం 25.40లక్షల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దాదాపు 37 కోట్ల రూపాయల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ ఇచ్చినట్లు సీఎం చెప్పారు. 12.21 కోట్ల రూపాయల బహుమతులు పోటీలో పాలుపంచుకున్న క్రీడాకారులకు ఇచ్చారు.

## కేసీఆర్ చచ్చినపాము..

**మొదటిపేజీ తరువాయి...**

హరీశ్ రావు, కేటీఆర్ లకు బాధ్యత అప్పగిస్తాం అని.. మేడిగడ్డలో నీళ్లు నింపుతారా అని సవాల్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయలు అవినీతి చేశారని.. అలాంటి ప్రాజెక్టు కూలిపోతే ఎందుకు చూడటానికి రాలేదని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి.. కాళేశ్వరంలో అవినీతికి కేసీఆర్ మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోతే చూడటానికి రాకుండా.. పారిపోయి ఫాంహౌస్ లో దాక్కున్నాడంటూ కేసీఆర్ ను ఉద్దేశించి మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి. అసెంబ్లీకి ఎందుకు రావటం లేదని.. సభకు వస్తే ఎన్ని రోజులు అయినా చర్చించటానికి సిద్ధం అని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, గోదావరి జలాలపై చర్చకు సిద్ధం అని.. కేసీఆర్ ను సభకు తీసుకురావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కోరారు. కేసీఆర్ చచ్చిన పాము.. ఇంకా ఎవరైనా చంపుతారా.. సానుభూతి కోసం వీల్ చైర్, వీధి నాటకాలు అడుతున్నాడని.. పారిపోయి ఫాంహౌస్ లో దాక్కుని ప్రగల్భాలు ఎందుకని.. ఆ మాటలు ఏవో అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

## జయప్రదకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

**మొదటిపేజీ తరువాయి...**

రాంపూర్, : ప్రముఖ నటి, మాజీ ఎంపీ జయప్రదను అరెస్టు చేయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాంపూర్ ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల వారెంట్ జారీ చేసింది. 2019లో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ అమెపై రెండు కేసులు నమోదు కాగా, వాటి విచారణకు అమె హాజరు కాలేదు. దీంతో అమెను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు ఈనెల 27న హాజరు పరచాలని ఆదేశించింది. యప్రద 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా తరపున రాంపూర్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఈ క్రమంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ కౌమరి, స్వార్ పోలీస్ స్టేషన్లలో అమెపై రెండు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ప్రజ ప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్నాయి. అయితే, విచారణలో భాగంగా అనేక సార్లు నోటీసులు జారీ చేసినా అమె స్పందించలేదు. ఇప్పటివరకు ఏడుసార్లు వారెంట్ జారీ చేసినా, పోలీసులు అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో న్యాయస్థానం అమెకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణ ఈనెల 27కు వాయిదా వేసింది.

## వైసీపీలో మొదలైన సంప్రదింపుల పర్వం

**మొదటిపేజీ తరువాయి...**

ఒకవేళ తెదేపా అభ్యర్థిని పోటీ పెడితే ఎక్కడ అసంతృప్త ఎమ్మెల్యేలు తమకు చుక్కలు చూపిస్తారోననే అందోళనలో ఉన్న వైకాపా పెద్దలు కొన్నిరోజులుగా అయా ఎమ్మెల్యేలతో బృందాలుగా, వ్యక్తిగతంగా సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నెల 8న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం కొందరు అసంతృప్త ఎమ్మెల్యేలతో మాట్లాడి వారిని ఊరడించే ప్రయత్నం చేశారు. 'కోపమెందుకు.. రండి కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం' అంటూ వారిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. అయన ఆహ్వానం మేరకు మంత్రి గుమ్మనూరు జయరాం మంగళవారం సీఎం కార్యాలయానికి వచ్చి జగన్‌ను కలిసి మాట్లాడారు. అయన సిటింగ్ స్థానమైన అలూరులో మరో సమన్వయకర్తను నియమించారు. జయరాంను కర్నూలు లోక్‌సభ స్థానానికి మార్చారు. కానీ, తాను అలూరులోనే కొనసాగుతానని అయన పట్టుబట్టారు. సీటు మార్చినప్పటి నుంచి పార్టీకి అందుబాటులో లేకుండాపోయారు. ఈ నేపథ్యంలో సీఎం అయన్ను పిలిపించి మాట్లాడారు. అయితే సీఎం ఏం చెప్పారు.. అందుకు జయరాం సమ్మతించారా.. అనే విషయాలు బయటకు రాలేదు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని కూడా సీఎం ఆహ్వానించారు. అయన కలుస్తారా.. లేదా అనేది తేలాల్సి ఉంది. ఉమ్మడి విజయనగరం జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, చిత్తూరు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు సీఎంను వేర్వేరుగా కలిసి టికెట్ల గురించి మాట్లాడారు. పలమనేరుకు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని శ్రీనివాసులు కోరారు.

## భారత్‌లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి...**

గత కొన్ని సంవత్సరాలుగా భారత ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పెరిగిందని.. బీజేపీ యొక్క ఉద్దేశం.. నిబద్ధతపై ప్రజలకు నమ్మకం ఉందని తెలిపారు. పాలనలో ప్రజల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఇది సాధ్యమైందని మోడీ పేర్కొన్నారు. రెండురోజుల పర్యటన నిమిత్తం మోడీ మంగళవారం యూఏఈలోని అబుదాబికి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో మోడీకి ఘనస్వాగతం లభించింది. అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్షించారు. అలాగే ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. భారతీయులు–యూఏఈతో మంచి సంబంధాలు కోరుకుంటున్నారని మోడీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ఈ రోజు అబుదాబిలో నిర్మించిన తొలి హిందూ దేవాలయాన్ని మోడీ ప్రారంభించనున్నారు.

సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం ముందు పెట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వాల ఆటవిక న్యాయాన్ని తీవ్రంగా ప్రశ్నించింది. 'బుల్డోజర్ రాజ్'ను తీవ్రంగా తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితుల, న్యాయ నిపుణుల, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోందని, విశ్వగురు అని ప్రచారం చేసుకుంటున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు? పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి. వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి 'బుల్డోజర్ బాబా' పేరు సార్థకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్‌లు యు.పి ని అనుసరిస్తున్నాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేతల వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లనీకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు గురవుతున్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్బలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ చర్యలను 'బుల్డోజర్ న్యాయం' అని సమర్థించుకుంటున్నారు. ఉత్తరాఖండ్‌లో వాల్ద్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టారనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చిపడేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందన్న మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం ఆందోళనకరం. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ రిపోర్టుతో అయినా బీజేపీ తీరులో కాస్తయినా మార్పు వస్తుందో లేదో చూడాలి!!

కడప యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలుగు రాష్ట్రాల మధ్య జల యుద్ధం మొదలైంది. ఈ వివాదాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెరపైకి తెస్తోంది. ఏపీలోని జగన్ సర్కార్ కు మేలు చేసేలా కెసిఆర్ నాడు నిర్ణయాలు తీసుకున్నారంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. అసలు ఏం జరిగిందో వివరిస్తూ ఏకంగా అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించే ప్రసక్తే లేదని రేవంత్ సర్కార్ స్పష్టం చేస్తోంది. ఏకంగా అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రతిపాదించింది. అయితే దీనిపై పిసిసి అధ్యక్షురాలుగా ఉన్న షర్మిల ఎలా స్పందిస్తారో చూడాలి. నాడు తెలంగాణలోని వైయస్సార్సీపీ అధ్యక్షురాలిగా షర్మిల ప్రస్తావించారు. ఉభయ రాష్ట్రాల సీఎంలుగా ఉన్న కేసీఆర్, జగన్ లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలను సజీవంగా ఉంచేందుకు కేసిఆర్ ప్రయత్నించారని ఒక విమర్శ ఉంది. మొన్నటి తెలంగాణ ఎన్నికల పోలింగ్ రోజున ఏపీ సర్కార్ నాగార్జునసాగర్ పై దండయాత్ర చేసింది. అది పోలింగ్ లో కేసీఆర్ కు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నం అని కాంగ్రెస్ ఆరోపించింది. ఒకవేళ అధికారం ...

ఎలా లాభం చేకూరింది.. తెలంగాణ ఎలా నష్టపోయింది.. వంటి సమగ్ర వివరాలతోపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. అయితే దీనిపై జగన్ సర్కార్ నోరు మెదపడం లేదు. కనీసం స్పందించిన దాఖలాలు లేవు. మరోవైపు కృష్ణానది పై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ తన అంగీకారం తెలిపారు అన్న ప్రచారాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. నాడు సీఎంలు గా ఉన్న కేసీఆర్, జగన్ మధ్య జరిగిన ఒప్పందాలను సభలో వివరించారు. అయితే విభజన హామీలపై పిసిసి అధ్యక్షురాలు షర్మిల తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే రెండు రాష్ట్రాల మధ్య జల జగడం జరుగుతోంది. వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు ఏపీకి ప్రయోజనం చేకూర్చేలా కేసీఆర్ వ్యవహరించారని నాడు ఆరోపించారు. చాలా రకాలుగా విమర్శలు చేశారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అదే విమర్శలు చేస్తోంది. ఏపీలో కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తెలంగాణ సర్కారు వాదనను అంగీకరిస్తారా? ఎలా రియాక్ట్ అవుతారు అనేది సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ నడుస్తోంది.

బహిష్కరించింది. అయితే, చైనాకు చెందిన ఒక్కరు కూడా ఈ జాబితాలో లేరు. బహిష్కరణకు గురైన వారిలో బంగ్లాదేశ్ నుంచి 83 మంది ఉండగా.. భారత్ నుంచి 43 మంది, శ్రీలంక నుంచి 25 మంది, నేపాల్ నుంచి 8 మంది ఉన్నారు. అయితే, వారి బహిష్కరణ తేదీ ఇంకా తెలియరాలేదు. బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్న విదేశీయులు అక్రమంగా దేశంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను మూసేసే ప్రయత్నాలను చేపట్టామని మాల్దీవుల హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నమోదిత యజమానికి బదులుగా విదేశీయులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించింది. 186 మంది విదేశీయులను బహిష్కరించినట్లు మాల్దీవుల ఇమ్మిగ్రేషన్ కంట్రోలర్ షమాన్ వహీద్ తెలిపారు. అయితే, చైనా నుంచి ఒక్క వ్యక్తి కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే, ముయిజ్జు మాల్దీవుల్లో ఉన్న భారత సైనికులు వెళ్లాలని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. సాధారణంగా మాల్దీవులకు ఎన్నికైన ఏ అధ్యక్షుడైనే ముందుగా భారత్‌ని సందర్శిస్తుంటారు. అయితే, ఈ సారి ముయిజ్జు మాత్రం చైనా పర్యటనకు వెళ్లారు.

## తెలంగాణలో కొనసాగుతున్న బదిలీల పర్వం

### మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14:తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మంగళవారం 40 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అ వెంటనే బుధవారం మరో 74 మందిని ప్రభుత్వం బదిలీ చేస్తు ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర పురపాలక శాఖ.. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేపట్టింది. ప్రభుత్వం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో మొత్తం 105 మంది అధికారులను బదిలీ చేశారు. సోమవారం జారీ చేసిన ఉత్తర్వులతో సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేశారు. 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లను తెలంగాణ అబ్కారీశాఖలో బదిలి చేశారు. ఇద్దరు ఉప కమిషనర్లతో పాటు 9 మంది సహాయ కమిషనర్లకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 132 మంది తహశీల్దార్లు బదిలీ అయ్యారు. వారితో పాటు 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ చేశారు.

## టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర

### ఒక్కరోజే బస్సుల్లో 65లక్షల మంది ప్రయాణం



హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క సోమవారం రోజే బస్సుల్లో 65 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంతో సరికొత్త చరిత్ర సృష్టించింది. సంస్థ హిస్టరీలోనే అత్యధికంగా 106.02 శాతం అక్యుపెన్సీ రేషియో నమోదైంది. రెండు నెలల క్రితం రేవంత్ సర్కార్ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభించింది. ఈ పథకం ఇప్పటికే గ్రాండ్ సక్సెస్ అయింది. ఎక్కువగా హైదరాబాద్‌తో పాటు వేములవాడ, కాళేశ్వరం సహా వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే రూట్లలో ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు. మొత్తంగా ఈ అద్భుత అవకాశాన్ని మహిళలు చక్కగా వినియోగించుకుంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఒకటి. ఈ హామీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఎండీతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టిన రోజు అయిన డిసెంబర్ 9 నుంచి అమలులోకి తీసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం అమలుతో.. 60 శాతం మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం టీఎస్ఆర్టీసీ వద్ద అద్దె వాటితో కలిపి మొత్తం 9,100 బస్సులున్నాయి. ఉచిత ప్రయాణం వల్ల రోజువారీ అదనపు ప్రయాణికుల సంఖ్య 12 లక్షల నుంచి 15 లక్షలకు చేరింది. మహాలక్ష్మి పథకం మొదలైన తర్వాత ఆర్టీసీకి అదనంగా 150 బస్సులు సమకూరాయి. ఇంకా 4 వేల అదనపు బస్సులు కావాల్సి ఉంది. దీంతో కొత్త బస్సులు కావాలని ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారు. 2,000 మంది డ్రైవర్లను ఉన్నపళంగా రిక్రూట్ చేసుకోవాలని ప్రతిపాదించారు. దాంతో ప్రభుత్వం దశల వారీగా కొత్త బస్సుల్ని ప్రవేశపెడుతోంది. వీలైనంత త్వరగా ఎక్కువ బస్సుల్ని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.

## అఖిలప్రియ వర్సెస్ బ్రిజేంద్ర



కర్నూలు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తరతరాలుగా ఉన్న కక్షలు, కార్పణ్యాలు..అధిపత్య పోరులో ప్రాణాలు కోల్పోయినవారు ఎందరో..ఒకప్పుడు బాంబుల గడ్డగా పేరుగాంచిన అ పోరుగడ్డలో ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. ఫ్యాక్షన్ గొడవలు తగ్గి అళ్లగడ్డలో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. అయితే ఎన్నికల సమయం వచ్చిందంటే చాలు... మళ్లీ ఒకరమైన ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ వైసీపీ నుంచి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి , తెలుగుదేశం నుంచి మరోసారి భూమా అఖిలప్రియా పోటీలో నిలిచే అవకాశం ఉంది. ఈ రెండు కుటుంబాల మధ్య తరతరాలుగా అధిపత్య పోరు కొనసాగుతుండగా.. మరోసారి వారసులు పోటీలో ఉండటం ఆసక్తి రేకెత్తిస్తోంది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డఅంటేనే ఒకపుడు బాంబుల గడ్డ గా పేరు . తరతరాలుగా ఇక్కడ గంగుల కుటుంబం, భూమా కుటుంబాలు అధిపత్యం కోసం పోరాటాలు చేస్తున్నాయి. వీరి కుటుంబాల్లో ఎంతోమంది ఈ ఫ్యాక్షన్ రాజకీయాలకే బలయ్యారు. ఒకరు ఒక పార్టీలో ఉంటే మరొకరు ప్రత్యర్థి పార్టీకి జంప్ అవుతారు. ఇక్కడి వీరి వర్గానికి పార్టీలతో పనిలేదు. తమ నేత ఏం చెబితే అదే వేదం. ఏ గుర్తుపై గుద్దమంటే కళ్లు మూసుకుని గుద్దేస్తారు. గంగుల ప్రభాకర్ రెడ్డి, భూమానాగిరెడ్డిమధ్య అధిపత్య పోరు నువ్వా నేనా అంటూ నడిచింది. భూమానాగిరెడ్డి తెలుగుదేశంపార్టీలో చేరి కర్నూలు జిల్లాను ఏలారు. జిల్లా అధ్యక్షుడిగా అన్నీ తానై నడిపారు. అయన భార్య శోభానాగిరెడ్డి సైతం రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. తెలుగుదేశంతో విభేదించి ప్రజారాజ్యం చేరిన భూమా దంపతులు... అ తర్వాత వైసీపీ గూటికి చేరారు. 2014 ఎన్నికల ముందు జరిగిన రోడ్డుప్రమాదంలో శోభానాగిరెడ్డి మృతిచెందడంతో ఆతర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో అమె వారసురాలుగా పెద్ద కుమార్తె భూమా అఖిలప్రియ అసెంబ్లీలో అడుగుపెట్టారు. తెలుగుదేశం అధికారంలో చేపట్టడంతో సొంతగూటికి తెలుగుదేశంలోకి భూమా కుటుంబం అడుగుపెట్టి ఈసారి ఏకంగా అఖిలప్రియమంత్రిపదవి దక్కించుకుంది. చిన్న వయసులోనే రాజకీయంగా ఎన్నో ఎదురు దెబ్బలు చూసిన అఖిలప్రియ...తండ్రి మరణించినా, గత ఎన్నికల్లో ఓటమిపాలైనా గుండె నిబ్బరంతో కేడర్ ను కాపాడుకుంటూ వస్తున్నారు. ఎన్నికలు సమయం దగ్గరపడుతుండటంతో ఇప్పుడు అళ్లగడ్డలో మళ్లీ వేడి రాజుకుంది. అళ్లగడ్డపై మరోసారి జెండా ఎగురవేసేందుకు గంగుల కుటుంబం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అధికారం అండతో అఖిలప్రియాపై సామ, దాన, దండోపాయాలను ప్రయోగిస్తోంది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి అమెపై పలుమార్లు కేసులు పెట్టి వైకాపా ప్రభుత్వం వేధిస్తోంది. అమెకు ప్రత్యర్థుల నుంచే కాకుండా సొంత మనుషుల నుంచీ పోటీ ఎదుర్కొవాల్సి వస్తోంది. తండ్రికి అత్యంత సన్నిహితుడైన ఏవీ సుబ్బారెడ్డితో గొడవలు, అన్న కిషోర్ కుమార్ రెడ్డితో వైరం ఇబ్బంది కలిగించే అంశాలే. అయితే నారాలోకేశ్ చేపట్టిన యువగళం, అధినేత చంద్రబాబు నాయుడి రా..కదలిరా సభలు విజయవంతం చేయడంతో అటు అధిష్టానం దృష్టిలోనూ ఇటు కేడర్ దృష్టిలోనూ మంచిమార్కులే పడినట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డతోపాటు నంద్యాలోనూ తమ కుటుంబ సభ్యులే పోటీలో ఉంటారని అఖిలప్రియ అంటున్నా... ప్రస్తుతానికి అళ్లగడ్డలో మాత్రం సీటు కన్ఫార్మ్ అయినట్లేనని తెలుస్తోంది. కానీ జనసేనతో పొత్తులో భాగంగా సీట్ల వ్యవహారం తేలాల్సి ఉంది. జనసేన తరపున ఇరిగెల రాంపుల్లారెడ్డి సీటు అశిస్తున్నారు. ఈ కుటుంబంతోనూ భూమా కుటుంబానికి విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరి వీరిద్దరూ కలిసి పని చేస్తారా అనేది ప్రశ్నార్థకమే. అటు గంగుల కుటుంబం సైతం ఈసారి గెలుపు తమదేనన్న దీమాలో ఉంది. అఖిలప్రియ దూకుడు వ్యవహారం, వివాదస్పద నిర్ణయాలే తమను గెలిపిస్తాయని వారు అంటున్నారు.

## వీసీలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

***తెలంగాణ యూనివర్సిటీల వీసీలకు దరఖాస్తుల వెల్లువ***

***పది విశ్వవిద్యాలయాలకు 1,382 దరఖాస్తులు***

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14:తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నత విద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించింది. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వీసీ పోస్ట్ కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. అప్లికేషన్ తో పాటు అవసరమైన అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని పేర్కొంది. జనవర 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా , ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. నామీనిల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖ రాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ్ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. వైస్ చాన్సలర్లను నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేసి విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తోంది.

## ఓసిలో యాక్సిడెంట్...

### తెగిన కార్మికుడి కాలు


బెల్లంపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గనిలో బుధవారం తెల్లవారుజామున అగి ఉన్న వాల్వోను మరొక వాల్వో వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో కాంట్రాక్టు కార్మికుడి(డ్రైవర్)గా పనిచేస్తున్న మొగిలి శ్రీకాంత్ కుడి కాలు సగం వరకు తెగిపోయింది. వెంటనే అతన్ని మంచిర్యాల జిల్లా జనరల్ అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ సంఘటనకు గల కారణాల పై అధికారులు చేపడుతున్నారు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. అందుకే వీటిని ఏర్పాటుఏ చేసేందుకు హైదరాబద్ సహా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ఇకపోతే హైదరాబాద్‌లో ఏర్పాటయిన సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం ద్వారా అన్ని జిల్లాలను అనుసంధానం చేస్తారు. అప్పుడు జిల్లాల్లో కూడా ఎప్పుడు ఏం జరిగినా ఇట్టే పసిగట్టే అవకాశం ఉంది. ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటవుతున్నాయి. అలాగే కొందరు ఔత్సాహికుల ద్వారా కూడా ఏర్పాటు చేయిస్తున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. కేసులను పసిగట్టి కూపీ లాగడంలోనూ బాగా పనికి వస్తున్నాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహి స్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల అచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న నిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదన్నారు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయని డీజీపీ తెలిపారు. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్టాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తున్నది. ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు

# బోమ్మగాని ధర్మభిక్షం

## –నేడు ఆయన జయంతి



యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: ధర్మభిక్షం విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ప్రవేశించారు. పాఠశాల దశలోనే తోటి విద్యార్థులను చైతన్యపరచి, నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద సంచలనమైంది. 1922 ఫిబ్రవరి 15న సూర్యాపేటలో బొమ్మగాని ముత్తిలింగం గౌడ్, గోపమ్మ దంపతులకు జన్మించిన భిక్షం నల్లగొండ జిల్లాలో తొలి విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారు. సూర్యాపేటలో ఆర్యసమాజంతో పాటు 1940లోనే తొలి విద్యార్థి హాస్టల్‌ను నిర్వహించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ హాస్టల్ ప్రథమ వార్షికోత్సవ సభకు హాజరైన హైదరాబాద్ కోత్వాల్ రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి అయనను తొలిసారి ధర్మభిక్షంగా సంబోధించారు. ఒక చేతితో దానమడుగుతూ రెండో చేత్తో ధర్మం చేస్తున్న వ్యక్తి కేవలం భిక్షం కాదు ధర్మభిక్షం అని పేర్కొనడంతో ఆనాటి నుంచి అయన పేరు ధర్మభిక్షంగా స్థిరపడిపోయింది. నల్లగొండ జిల్లాలో మొదటిసారిగా కార్మికసంఘాన్ని, కమ్యూనిస్టు సెల్‌ను స్థాపించిన ఘనత కూడా అయనకే దక్కింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా పనిచేసిన ధర్మభిక్షం చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుక వినిపించారు. 1952లో సూర్యాపేట నుంచి, 1957లో నకిరేకల్ నుంచి పీడీఎఫ్ తరఫున, 1962లో నల్లగొండ నుంచి కమ్యూనిస్టు పార్టీ తరఫున శాసనసభలో ప్రాతినిధ్యం వహించారు. 1991, 1996లో సీపీఐ అభ్యర్థిగా నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ప్రజాపోరాటా లకు సూర్యాపేటతో పాటు నల్లగొండ జిల్లాను కేంద్ర బిందువుగా మార్చడంలో ధర్మభిక్షం సాగించిన కృషి స్ఫూర్తి దాయకమైనది. సామాన్య రైతు కూలీలతో పాటు విద్యావంతులు, ఉద్యోగులు, మహిళలను కూడా పెద్ద సంఖ్యలో ఉద్యమంలోకి ఆకర్షించి, కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెట్టడంలో చేసిన కృషి మరువలేనిది. కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మభిక్షం కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించారు. దున్నేవాడిదే భూమి అన్నట్టుగా గీసేవాడిదే చెట్టు అన్న నినాదం ఇచ్చి వారి హక్కుల కోసం పోరాడారు. ఆయన సాగించిన కృషి ఫలితంగానే ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చింది. ప్రజా ఉద్యమ క్షేత్రంలో, చట్టసభల్లోనూ పేదల పక్షాన నిలబడి, వారి తరఫున కలబడిన ధర్మభిక్షం 89 ఏళ్ళ వయసులో ఇంట్లో జారి పడటంతో ఆయన తుంటి ఎముకకు దెబ్బతగిలింది. హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో ఫిబ్రవరి 11న శస్త్రచికిత్స జరిపారు. తర్వాత తేరుకున్నప్పటికీ ఉపిరితిత్తుల సమస్య జఠిలం కావటంతో చికిత్స పొందుతూ 2011, మార్చి 26న తుదిశ్వాస విడిచారు. ఆయన అవివాహితుడు సోదరుని కుమారున్ని దత్తత తీసుకున్నారు.ప్రజల మనిషిగా సామాన్య జీవితం గడిపిన ధర్మభిక్షం అందరికీ ఆదర్శప్రాయుడు.

## జనసేనకు గ్లాస్ గుర్తు రద్దుపై విచారణ వాయిదా

అమరావతియదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: జనసేనకు గ్లాస్ గుర్తు రద్దు చేయాలన్న పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ జనసేనకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ దరఖాస్తును పట్టించుకోకుండా ఎన్నికల కమిషన్ (ఈసీ) గాజు గ్లాసు గుర్తును జనసేనకు కేటాయించడాన్ని తన పిటిషన్‌లో తప్పుబట్టారు. హైకోర్టులో విచారణ నేపథ్యంలో ఫ్రీ సింబల్ గా ఉన్న గాజు గ్లాస్ కోసం తొలుత జనసేన దరఖాస్తు చేసిందని కోర్టుకు ఈసీఐ తెలిపింది. జనసేన, ఈసీఐ కలిసి కుమ్మక్కై ఇలా చేశారని కోర్టులో పిటిషనర్ రాష్ట్రీయ కాంగ్రెస్ పార్టీ వాదనలు వినిపించింది. ప్రభుత్వ ఆఫీసు ఉదయం 10 గంటల వరకు తెరవరని దరఖాస్తు స్వీకరణ సమయం 9.15గా ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. అభ్యంతరాలను కౌంటర్ రూపంలో దాఖలు చేయాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. కొద్దిరోజుల కిందట జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గాజు గ్లాసు గుర్తును ఖరారు చేసింది. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా ఉత్తర్వులు పంపించింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేశారు. అయితే మధ్యలో గాజు గ్లాస్ ను ఫ్రీ సింబల్ గా ప్రకటించింది ఎన్నికల సంఘం. ఇప్పుడేమో తిరిగి ఆ పార్టీకే ఇవ్వడంపై హై కోర్టును ఆశ్రయించారు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్. గాజు గ్లాసును ఫ్రీ సింబల్ గా 2023లో ఈసీ ప్రకటించిన వెంటనే ఆ గుర్తు కోసం మొదటగా దరఖాస్తు చేశానని అంటున్నారు పిటిషనర్.

జగన్ వైపు కూడా వేలెత్తి చూపుతున్నాయి. జనంలోనూ ఇదే చర్చ జరుగుతుంది. రెండు ప్రభుత్వాలు మారినా.. ఇద్దరు ముఖ్యమంత్రులు పనిచేసినా ఎవరూ వీటిని పూర్తి చేయకపోవడంపై ఏపీ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో నిర్మాణం కానివి జగన్ పాలనలోనైనా పూర్తవుతాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురయింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ రెండు నెలల్లో ఈ రెండు ప్రధాన పనులు పూర్తయ్యేందుకు అవకాశమే లేదు. అదే విమర్శను జగన్ ఇప్పుడు ఎదుర్కొనడం.. అదీ ఎన్నికలకు ముందు ఇవి వైసీపీకి తలనొప్పిగా మారనున్నాయి. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో వ్యవసాయ రంగం కొంత పుంతలు తొక్కనుంది. తాగు, సాగునీటికి ఇబ్బందులుండవు. పేరుకు జాతీయ హోదా కలిగిన ప్రాజెక్టు అయినప్పటికీ పదేళ్లవుతున్నా అది పూర్తి కాలేదు. గతానికి భిన్నంగా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిందేమీ లేదన్న విమర్శలున్నాయి. పోలవరం ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే తాము పూర్తి చేస్తామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ సర్కార్ ఇప్పుడు దానిని పూర్తి చేయలేక చేతులెత్తేసే పరిస్థితి వచ్చింది. దానికి కేంద్రం నిధులు సక్రమంగా విడుదల వివాదాలు కారణమని చెప్పుకోవచ్చు కానీ, ఇటు ఏపీకి రాజధాని లేకుండా చేశారన్న అపవాదును జగన్ ఎదుర్కొనక తప్పడం లేదు. మూడు రాజధానులు కూడా ఏర్పాటు కాలేదు. కేవలం సంక్షేమానికే పెద్దపీట వేసిన జగన్ అభివృద్ధి పనులను పూర్తిగా పక్కన పెట్టేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంతకూ ఐదేళ్లలో రాష్ట్రంలో ఏం చేశారని ప్రశ్నించిన వాళ్లకు బటన్ నొక్కడం మినహా మరొక జవాబు లేకుండా పోయింది. రెండు ముఖ్యమైన అంశాలను జగన్ ప్రభుత్వం కూడా పక్కన పెట్టిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మూడు రాజధానులంటే న్యాయపరమైన వివాదాలున్నాయని చెబుతున్న జగన్ బ్యాచ్ మరి పోలవరం ఈ ఐదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నది మాత్రం చెప్పలేకపోయారు. గత ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వానికే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని అప్పగిస్తే మంచిదని సూచించిన వైసీపీ నేతలు, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ ఊసే మరచి పోయారు. మొత్తం మీద రానున్న ఎన్నికల్లో రాజధాని, పోలవరం అంశాలు వైసీపీ మెడకు చుట్టుకునే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరి వీట ? నుంచి జగన్ పార్టీ ఎలా బయటపడుతుందో చూడాలి

# శ్రీలంక, మారిషస్ లో యూపీఐ సేవలు

న్యూఢిల్లీ, : డిజిటల్ చెల్లింపుల్లో భారతదేశాన్ని అగ్రరాజ్యంగా నిలబెట్టడంలో యూపీఐలది అతి పెద్ద పాత్ర. ఇప్పుడు భారతదేశం వెలుపల కూడా యూపీఐ బలపడుతోంది. నగదు లావాదేవీలు మాత్రమే కాదు, బ్యాంకింగ్ సేవల డిజిటలైజేషన్‌లోనూ భారత్ నానాటికీ పురోగతి సాధిస్తోంది. మన పొరుగు దేశాలైన శ్రీలంక, మారిషస్‌లోనూ యూపీఐ సర్వీస్ ప్రారంభమైంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్‌నాథ్, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే సమక్షంలో.. శ్రీలంక, మారిషస్‌లో యూపీఐ సేవలను ప్రారంభించారు. దీంతో పాటు, శ్రీలంక, మారిషస్ రెండింటిలోనూ రూపే కార్డ్ సేవలు కూడా ప్రారంభమయ్యాయి. మీరు శ్రీలంక లేదా మారిషస్ వెళితే.. అక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా యూపీఐ ద్వారా డబ్బులు చెల్లించొచ్చు. లేదా, రూపే కార్డ్‌ను వాడొచ్చు. కొన్ని రోజుల క్రితం, ఫ్రాన్స్‌లోనూ యూపీఐ సేవలు ప్రారంభమయ్యాయి.భారతదేశ చెల్లింపుల నియంత్రణ సంస్థ 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూపీఐ రూపొందించింది. ఇది తక్షణ చెల్లింపు వ్యవస్థ కాబట్టి భారత్‌లో విపరీతమైన ప్రజాదరణ లభించింది. కూరగాయల బండి నుంచి కిరాణా షాప్ వరకు, టీ కొట్టు నుంచి స్టార్ హోటల్ వరకు ప్రతిచోటా యూపీఐ ఉనికి ఉంది. దీనివల్ల చిల్లర సమస్య కూడా తొలగిపోయింది. అత్యంత సులభంగా, రెప్పపాటు కాలంలో ఒక బ్యాంకు ఖాతా నుంచి మరో బ్యాంకు ఖాతాకు డబ్బు పంపే సౌలభ్యం కారణంగా గ్రామీణ జనం కూడా యూపీఐకి బాగా అలవాటు పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా యూపీఐని ఆమోదింపజేసేందుకు భారత ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ నెలలో, ప్రధాన యూరోపియన్ దేశం ఫ్రాన్స్‌లో యూపీఐ సర్వీస్‌ను లాంచ్ చేశారు. మీరు పారిస్‌లోని ఐఫిల్ టవర్ దగ్గర మీరు ఏదైనా షాపింగ్ చేస్తే, ఇప్పుడు యూపీఐ ద్వారా చెల్లింపు చేయొచ్చు. ఐఫిల్ టవర్ వెబ్‌సైట్‌లోనూ ఖీఖీ కోడ్ ఇచ్చారు. యూపీఐతో అనుసంధానమైన యాప్‌నుంచి దీనిని స్కాన్ చేసి, డబ్బు చెల్లించొచ్చు.కొంత కాలం ముందు, సింగపూర్‌లోనూ యూపీఐ అందుబాటులోకి వచ్చింది. సింగపూర్‌కు చెందిన ఇన్‌స్టాంట్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ 'పేనౌ'తో ఇండియన్ యూపీఐ లింక్ అయింది. ఈ లింకేజీ వల్ల.. సింగపూర్ నుంచి భారతదేశానికి. భారతదేశం నుంచి సింగపూర్‌నకు రియల్ టైమ్‌లో నగదు బదిలీ సాధ్యమైంది. అంతేకాదు.. అరబ్ ఎమిరేట్స్, నేపాల్, భూటాన్ సహా భారతదేశం వెలుపల చాలా దేశాల్లో కూడా యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి.ఇండియన్ యూపీఐ గ్లోబల్ యూపీఐగా మారుతున్న ఈ అద్భుతమైన ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయి సాధ్యమైంది. అది.. అంతర్జాతీయ మొబైల్ నంబర్‌ల ద్వారా యూపీఐ యాక్సెస్ అందుబాటులో ఉండటం. యూపీఐని దాదాపు డజను దేశాల్లో అంతర్జాతీయ నంబర్‌ల నుంచి యాక్సెస్ చేయవచ్చు, ఉపయోగించవచ్చని ఒక రిపోర్ట్ వెల్లడించింది. మలేషియా, సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడా, హాంగ్ కాంగ్, ఒమన్, ఖతార్, అమెరికా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బ్రిటన్‌లో ఈ సేవ అందుబాటులో ఉందని ఆ రిపోర్ట్ వెల్లడించింది. ఈ దేశాలలో అంతర్జాతీయ నంబర్‌ల ద్వారా, భారతీయ ప్రజలు అకౌంట్ల నుంచి ఉపయోగించవచ్చు.

# రణరంగమైన రైతుల 'ఢిల్లీచలో'



న్యూఢిల్లీ, : తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలుదేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్కచేయడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆందోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. అయితే బారికేడ్లను ధ్వంసం చేసుకుని మరీ రైతులు ముందుకు సాగుతున్నారు. దీంతో పోలీసులు బాష్ప వాయుగోళాలను, రబ్బర్ బు÷-లలెట్లను, జల ఫిరంగులను ప్రయోగించారు. డ్రోన్లనూ వినియోగించారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు, రైతులు గాయపడ్డారు. ఇక దిల్లీలో పోలీసుల ఆంక్షలతో జనం నరకం చవి చూశారు. పలు రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పలు మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ఇటు కేంద్ర ప్రభుత్వం.. చర్చలకు సిద్ధమంటూనే ఇప్పటికిప్పుడు కనీస మద్దతు ధరపై చట్టం చేయలేమని చెబుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి. పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి ఉదయం 10 గంటలకు మహిళలతోసహా రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో దిల్లీకి బయలు దేరారు. బారికేడ్లను ధ్వంసం చేసేందుకు వారు జేసీబీనీ వెంట తెచ్చుకున్నారు. అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణా, పంజాబ్ సరిహద్దు ప్రాంతం శంభు నుంచి ముందుకు కదలకుండా పోలీసులు అడ్డుకున్నారు. పలుచోట్ల ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలు, మేకులతో రోడ్డుకు అడ్డుగా పోలీసులు పెట్టిన ఆటంకాలను తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. బారికేడ్లను ట్రాక్టర్లతో తొలగించేందుకు యత్నించగా పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. జల ఫిరంగులనూ రైతులపైకి పోలీసులు ప్రయోగించారు. దీంతో రైతులు పరుగులు పెట్టారు. బాష్ప వాయు గోళాల పొగ నుంచి రక్షణ కోసం రైతులు గోనె సంచీలను వినియోగించారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో శంభు సరిహద్దుకు చేరుకున్న రైతులు అడ్డుగా నిలిచిన పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు డ్రోన్ల ద్వారా బాష్ప వాయుగోళాలు జార విడిచారు. అయినా సరే బెదరకుండా ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నాలు కొనసాగించారు. శంభువద్ద వంతెనకు రక్షణగా పెట్టిన రేకులను ధ్వంసం చేసి కిందపడేశారు. రోడ్డు మార్గం ద్వారా కాకుండా పక్కనే ఉన్న పొలాల ద్వారా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న రైతులను బాష్ప వాయు గోళాలతో అడ్డుకుంటున్నారు. ఆటంకాలను అధిగమించి పొలాల ద్వారా దిల్లీవైపు దూసుకెళ్తున్న కొందరు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరియాణాలోని జింద్ వద్దా కర్షకులు ముందుకు వెళ్లకుండా రహదారిపై కాంక్రీటు స్లాబులు, ఇనుప మేకులు, ముళ్ల కంచెలతో అడ్డుకట్ట వేశారు. అయినా వెనక్కి తగ్గని రైతులపై బాష్ప వాయుగోళాలను ప్రయోగించారు. శంభువద్ద జరిగిన ఘర్షణలో డీఎస్పీసహా 24మంది పోలీసులు గాయపడ్డారు. వారిని అంబాలాలోని ఆసుపత్రికి తరలించారు. 60 మంది రైతులూ గాయపడ్డారు. హరియాణాలో 64 కంపెనీల పారా మిలిటరీ బలగాలను, 50 కంపెనీల పోలీసులను మోహరించారు. పంజాబ్‌వైపు నుంచి హైవే మార్గం ద్వారా ఢిల్లీలోకి ప్రవేశించే రైతులను అడ్డుకునేందుకు అంబాలా-శంభు సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన భారీ సిమెంటు దిమ్మెలను గ్రామస్థులు, రైతులు సోమవారం రాత్రి తొలగించారు. జాతీయ రహదారులపై అడ్డంకులను తొలగించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన రెండు పిటిషన్లపై కేంద్రంతోపాటు పంజాబ్, హరియాణా రాష్ట్ర ప్రభుత్వాలకు పంజాబ్, హరియాణా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘ్ సభ్యులు దేశ రాజధానికి ట్రాక్టర్లలో బయలుదేరారు. తాము సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించకుండానే ఢిల్లీ చలో చేపడతామని తెలిపారు. చర్చల్లో కేంద్ర మంత్రుల నుంచి సానుకూల నిర్ణయాలు ఏమీ రాలేదన్నారు. భద్రత పేరుతో హరియాణా, పంజాబ్ ప్రజలను వేధిస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. పంజాబ్, హరియాణా సరిహద్దులను అంతర్జాతీయ సరిహద్దు మాదిరి మార్చేశారని విమర్శించారు. తాము ప్రభుత్వంతో చర్చలకు ఇప్పటికీ సిద్ధమేనని తెలిపారు. ఇదిలావుంటే, సంబంధిత వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరపకుండా కనీస మద్దతు ధరపై చట్టాన్ని తొందరపడి తీసుకురాలేమని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా తెలిపారు. ఎంఎస్‌పీ గ్యారంటీకి సంబంధించిన డిమాండుపై రైతులతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమ నిరసనను అప్రతిష్ఠ పాలు చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను హెచ్చరించారు. రెండు రౌండ్ల చర్చల్లో కర్షకుల అనేక డిమాండ్లను అంగీకరించామని, కొన్ని అంశాలపై ఇంకా ఒప్పందం కుదరలేదని కేంద్ర మంత్రి చెప్పారు. మరోవైపు, బవానా స్టేడియాన్ని తాత్కాలిక జైలుగా ఉపయోగించేందుకు కేంద్రం చేసిన ప్రతిపాదనను ఢిల్లీ ప్రభుత్వం తిరస్కరించింది. రైతులను అరెస్టు చేసి జైల్లో వేయడాన్ని అంగీకరించబోమని, ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నామని ఢిల్లీ హోం మంత్రి కైలాశ్ గెహ్లాట్ లేఖ రాశారు. ఇక, ఢిల్లీలో ప్రవేశించే సరిహద్దుల్లో భారీగా మోహరించిన పోలీసులు పలు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. ముళ్ల కంచెలను, కాంక్రీట్ శ్లాబ్‌లను, టైర్లను అడ్డుగా పెట్టారు. నగరంలో ట్రాఫిక్‌ను మళ్లించారు. 144 సెక్షన్ విధించిన పోలీసులు అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గాజీపూర్ సరిహద్దు వద్ద కాంక్రీట్ బారికేడ్లతో రహదారిని మూసివేశారు. టిక్రీ సరిహద్దులనూ మూసివేశారు. పోలీసులు చేసిన భద్రతా ఏర్పాట్లతో ఢిల్లీలోకి దారితీసే మార్గాల్లో వందలాదిగా వాహనాలు నిలిచిపోయాయి. గాజీపూర్ వద్ద, ఢిల్లీ-నోయిడా చిల్లా సరిహద్దువద్ద భారీగా వాహనాలు నిలిచి చోదకులకు చుక్కలు కనిపించాయి. ఒక కిలోమీటరు దూరానికి గంట పట్టిందని చోదకులు వాపోయారు. గురుగ్రాం ప్రాంతంలోనూ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దిల్లీ నుంచి ఘాజీపూర్ మీదుగా బరేలీ, మేరఠ్, ముజఫర్‌నగర్, రిషీకేశ్, దేహ్రాదూన్, ముస్సోరి, మురాదాబాద్, నైనితాల్ వెళ్లా మార్గాల్లో వాహనాలు నెమ్మదిగా నడిచాయి. రైతుల ఆందోళన నేపథ్యంలో ఎర్రకోటను సోమవారం రాత్రి నుంచే మూసి ఉంచినట్లు పురావస్తుశాఖ అధికారి ఒకరు తెలిపారు. మధ్య దిల్లీలో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. పార్లమెంటుకు భద్రతను పెంచారు. దిల్లీలో 9 మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ప్రయాణికులను ఇతర గేట్ల నుంచి అనుమతించారు. రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్, ఉద్యోగ్ భవన్, జన్‌పథ్, బారఖాంబారోడ్డు, లోక్ కల్యాణ్ మార్గ్, ఖాన్ మార్కెట్ స్టేషన్ల వద్ద ఆంక్షలు విధించారు.

పెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతరకు ఇక కొన్ని రోజుల సమయం మాత్రమే ఉంది. నాలుగు రోజుల పాటు జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన సమ్మక్క సారక్క జాతర ఫిబ్రవరి 21 న ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ప్రారంభమవుతుంది. ఈ పండుగను 1998లో రాష్ట్ర పండుగగా ప్రకటించారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాదు దేశ వ్యాప్తంగా భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతారు. సుమారు నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరను సుమారు 1.2 కోట్ల మంది భక్తులు సందర్శిస్తారని అంచనా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ నుండి ఎక్కువమంది భక్తులు విచ్చేస్తారు.సమ్మక్క సారలమ్మ లేదా సమ్మక్క సారక్క జాతరను మేడారం జాతర అని కూడా పిలుస్తారు. గిరిజన మహిళలను దేవతలుగా కొలిచే గిరిజన పండుగ. గిరిజనుకు జరుగుతున్న అన్యాయంపై చట్టానికి వ్యతిరేకంగా పాలించిన పాలకులతో తల్లి, కుమార్తె, సమ్మక్క.. సారలమ్మ చేసిన పోరాటాన్ని గుర్తుగా జరుపుకునే పండుగ. కుంభమేళా తర్వాత మేడారం జాతరకు దేశంలోనే అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని ప్రతీతి. గిరిజనుల దేవతలు తమను దర్శించుకుంటారని విశ్వసిస్తూ మేడారంలో జరుపుకుంటారు. ములుగులో మనుగడలో ఉన్న అతిపెద్ద అటవీ ప్రాంతం అయిన దండకారణ్యంలో భాగమైన ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యంలోని మారుమూల ప్రాంతం మేడారం. సుమారు 6-7 శతాబ్దాల క్రితం అంటే 13వ శతాబ్దంలో వేటకు వెళ్లిన కొంతమంది గిరిజన నాయకులు పులుల మధ్య అపారమైన కాంతిని వెదజల్లుతున్న నవజాత బాలిక (సమ్మక్క)ను కనుగొన్నారని స్థానికుల కథనం. అమెను తమ నివాసానికి తీసుకెళ్లారు.అ తెగ పెద్ద అమెను దత్తత తీసుకుని అధిపతిగా పెంచాడు. అమె ఆలయం నుండి బయటకు వచ్చే ముందు దేవతను ప్రార్థిస్తూ గంటల తరబడి ప్రార్థనలు చేస్తారు. గిరిజన పూజారులు, జిల్లా అధికారుల బృందం దేవతకు సాంప్రదాయాన్ని అనుసరిస్తూ పూజలు చేస్తారు.భక్తులు తమ బరువుకు సమానమైన బంగారం (బెల్లం)ను అమ్మవారికి సమర్పించి జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇది వైదిక లేదా బ్రాహ్మణ ప్రభావం లేని పూర్తిగా గిరిజన పండుగ.

జంపన్న వాగు: జంపన్న వాగు గోదావరి నదికి ఉపనది. పురాణాల ప్రకారం జంపన్న గిరిజన యోధుడు. గిరిజన దేవత సమ్మక్క కుమారుడు. అ ప్రవాహంలో కాకతీయ సైన్యంతో జరిగిన యుద్ధంలో మరణించినందున జంపన్న వాగు అతని పేరుతో ఖ్యాతి పొందింది.జంపన్న వాగు ఇప్పటికీ జంపన్న రక్తంతో ఎర్రగా ఉ ందని భక్తుల నమ్మకం. జంపన్న వాగులోని ఎర్రటి నీటిలో పుణ్యస్నానం చేయడం వల్ల తమను సదా రక్షిస్తాడని విశ్వాసం. వారి త్యాగం తమ హృదయానికి ధైర్యం నింపుతుందని గిరిజనులు నమ్ముతారు. జంపన్న వాగు పైన నిర్మించిన వంతెనను జంపన్న వాగు వంతెన అని పిలుస్తారు. ఈ ఏడాది టీఎస్ఆర్టీసీ 30 లక్షల మంది ప్రయాణికులను చేరవేసేందుకు 6,000 ప్రత్యేక బస్సులను మేడారం జాతరకు నడపనుంది. ఈ బస్సులు ఫిబ్రవరి 18 నుండి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా 51 పాయింట్ల నుండి నడపబడతాయి. ఇటీవల రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క తాడ్వాయిలోని టిక్కెట్ కౌంటర్లను సందర్శించి సన్నాహాలను సమీక్షించారు. మహిళల కోసం కొనసాగుతున్న ఉచిత బస్సు సర్వీసు జాతరకు ప్రత్యేక బస్సులకు వర్తిస్తుందని టీఎస్ఆర్టీసీ ప్రకటించింది.ఫిబ్రవరి 2 నుండి 29 వరకు సమ్మక్క సారక్క జాతర (మేడారం జాతర)కు వెళ్లే సమయంలో ఏటూరు నాగారం రిజర్వ్ ఫారెస్ట్ గుండా వెళ్లే అన్ని వాహనాలకు పర్యావరణ పన్ను నుంచి మినహాయింపునిచ్చారు.

సేకరించడానికి ఉపయోగించనున్నారు. అయితే జాతర సమయంలో వాహనాలకు రుసుము చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మినహాయింపు ఇవ్వాలని భక్తులు అభ్యర్థిస్తున్నారు.భక్తులు అమ్మవారికి 'బంగారం'గా సమర్పించే బెల్లం దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఈసారి ఆధార్ నిబంధనను అమలు చేయాలని నిర్ణయించింది. బెల్లం సమర్పించాలనుకునే భక్తులు తమ ఆధార్ జిరాక్స్ కాపీని కౌంటర్లలో సమర్పించాలి. భక్తులు తమ పేరు, ఫోన్ నంబర్, బెల్లం కొనుగోలు ఉద్దేశం తదితర వివరాలను తప్పనిసరిగా అందించాలని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. ఎక్సైజ్ సిబ్బంది డేటాను క్రోడీకరించి ప్రతిరోజూ జిల్లా స్థాయి అధికారులకు సమర్పించాలి. జాతర సమయంలో లేదా అ తర్వాత మేడారం వెళ్లలేని వారి కోసం ఆన్‌లైన్‌లో చెల్లింపు సౌకర్యాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. దేవతలకు భక్తితో నైవేద్యంగా తమ శరీర బరువుకు సమానమైన బెల్లాన్ని బంగారంగా సమర్పిస్తారు. మీ సేవ, ట్యాప్ , పోస్టల్ డిపార్ట్‌మెంట్ కి 1.5 లక్షల అవుట్‌లెట్‌ల ద్వారా భక్తులు తమ శరీర బరువు ఆధారంగా బెల్లాన్ని చెందిన మొత్తాన్ని చెల్లించవచ్చు.జాతరకు గిరిజనుల ఆచారాల ప్రకారం పూర్తి ఏర్పాట్లు చేయాలని సీపీఐ మావోయిస్టు జయశంకర్, ములుగు, వరంగల్, పెద్దపల్లి (జేఎండబ్ల్యూపీ) డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ బహిరంగ లేఖలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడారంలో భక్తులకు ప్రసాదంగా లడ్డూ లేదా పులిహోర వంటి వాటిని పంపిణీ చేయవద్దని.. బంగారాన్నిమాత్రమే పంపిణీ చేయాలంటూ మావోయిస్టులు హెచ్చరించారు.అటవీ ప్రాంతంలో పరిశుభ్రత పాటించాలని, జాతర నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని మావోయిస్టులు డిమాండ్ చేశారు.

కుంభకోణం విచారణ సందర్భంగా ఈడి అధికారులు వెళ్తే, వారిపై షాజహాన్, అతని గుండాలు దాడులకు పాల్పడ్డారు. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నాడు. ఈ ఘటన నేపథ్యంలో అతని అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఆ ప్రాంతంలో మహిళలపై షాజహాన్, అతని అనుచరులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా అతడిని అరెస్ట్ చేయాలని బెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు.రాష్ట్ర బీజేపీ చీఫ్ సుకాంత మజుందార్, మహిళలను పరామర్శించేందుకు ప్రయత్నించిన సమయంలో బీజేపీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు వర్గాల మధ్య తోపులాటలో మంజుందార్ గాయపడి, స్పృహతప్పి వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. రాష్ట్ర బిజెపి చీఫ్ మరియు ఇతర పార్టీ కార్యకర్తలు సందేశ్‌ఖాలీని సందర్శించడానికి అనుమతించాలని డిమాండ్ చేస్తూ బసిర్‌హట్‌లోని పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం వెలుపల నిరసన ప్రదర్శన నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ స్థానిక యంత్రాంగం ఆ ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించింది. సందేశ్‌ఖాలీలో టీఎంసీ కార్యకర్తలు నెలల తరబడి మహిళలపై అత్యాచారాలు చేస్తున్నారు, షేక్ షాహేన్, శిబు హజ్రా, ఉత్తమ్ సర్దార్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, వారిని అరెస్ట్ చేయాలని ఎస్పీని కోరేందుకు వచ్చామని, అరెస్ట్ చేయకపోతే మహిళల పరిస్థితి ఏంటని మంగళవారం మజుందార్ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడుతూ..మమతా బెనర్జీ రాజకీయ ప్రయోజనాల కోసం నేరస్తుల్ని కాపాడుతోందని ఆరోపించారు. మరోవైపు బీజేపీ ప్రశాంత వాతావరణాన్ని పాడుచేస్తోందని, నిరాధార ఆరోపణలు చేస్తోందని టీఎంసీ ఆరోపిస్తోంది.

# బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్



**-నేడు ఆ మహనీయుని జయంతి**

**యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14:** సేవాలాల్ మహారాజ్ దేవత మేరామయాడికి సేవకుడిగా అమెకే షరతులు విధించి సాధించుకున్న భక్తుడు. బంజారాల ఉన్నతి కోసం కృషి చేశారు. తమను హింస పెడుతున్న బ్రిటిష్ వారితో పోరాడి జాతి పునర్నిర్మాణానికి కృషి చేశారు. సేవాలాల్ మహారాజ్ అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ రంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మాణిబాయి దంపతులకు 1739 ఫిబ్రవరి 15వ తేదీన జన్మించారు. రాథోడ్ వంశానికి చెందినవారు. భీమానాయక్ కు నలుగురు కుమారులు సేవాలాల్, హప, బాదు, బాణ, సేవాలాల్ మొదటి వారు. పుట్టుకతోనే మహా జ్ఞానిగా ఉన్నారు. చిన్నతనంలోనే సకల విద్యలను అభ్యసించారు. ఎవరికి కష్టం వచ్చినా వారి సమస్యలను పరిష్కరించేవారు. ఒకరోజు మేరామయాడి కలలో దర్శనమిచ్చి సేవాలాల్ ను భగత్ గా మారాలని సూచించింది. తాను మద్యం ముట్టనని, మాంసం తిననని రక్తతర్పణ చేయలేననీ, మద్యాన్ని నైవేద్యంగా ఇవ్వడం చేయలేనని సేవాలాల్ చెబుతారు. భక్తితో మాత్రమే పూజించగలనని విన్నవిస్తారు. దీంతో మేరామాయాడి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. సేవాలాల్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతుంది. సేవాలాల్ చిన్న తమ్ముడు బాణాను, అంబోతును, గుర్రాలను, 3,755 పశువులను పూర్తిగా నాశనం చేస్తుంది. సేవాలాల్ కు ఒక పూట భోజనం కూడా కరవవుతుంది. సేవాలాల్ మేరామాయాడికి కొన్ని షరతులు పెట్టి తను భగత్ గా ఉంటానని మాట ఇస్తాడు. శాఖాహారిగా ఉంటూ మద్యం సేవించబోనని సేవకుడిగా మారుతాడు. మేరామాయాడి అనుగ్రహించి అతని తమ్ముని పునరుజ్జీవింజేసి, సంపదను తిరిగి ఇస్తుంది. మేరామాయాడికి సవత్సరానికి ఒక సారి కడవ్, చుర్మో, పిండి వంటలు నైవేద్యం సమర్పిస్తామని, జీవహింసను చేయబోమని చెబుతాడు. సేవాలాల్ తన చివరిదశలో యవాత్మల్ జిల్లా డిగ్రాస్ తాలూకాలోని రాయి అనే తాండలో నివసించారు. తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన సేవాలాల్ 1806 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని బేరర్ అకొలా జిల్లాలకు డిగ్రాస్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో పౌర అనే గ్రామంలో నిర్యాణం చెందారు. అయన కుటుంబీకులు రెండు మందిరాలను నిర్మించారు. ఒకటి సేవాలాల్ మహారాజ్ కోసం, మరొకటి మేరామాయాడి కోసం. ఏటా ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా గుత్తి నియోజకవర్గంలో సేవాగఢ్, భోగ్ బండార్ నిర్వహిస్తారు.

# గిట్టుబాటు ధరల కోసం.. ఆందోళన

**మహబూబ్ నగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14** గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేస్తున్న రైతుల కోపం కట్టలు తెంచుకుంది. వ్యాపారుల మోసాలకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. అచ్చంపేట మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ పై రైతులు దాడికి పాల్పడ్డారు.గిట్టుబాటు ధర కోసం వేరుశనగ రైతులు రోడ్డెక్కారు. అప్పు చేసి ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే అధికారులు, దళారులు కుమ్మక్కై గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారని ఆగ్రహించారు. దీంతో మార్కెట్ యార్డుల వద్ద నిరసన చేస్తున్నారు. గత ఆదివారం నాగర్ కర్నూలు జిల్లాలో వేరు శనగ రైతులు ఆందోళన చేశారు. అచ్చంపేట మార్కెట్ యార్డుకు పెద్ద సంఖ్యలో వేరు శనగ రైతులు చేరుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఉద్రిక్తత దారితీసింది. మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ పై రైతులు దాడికి దిగారు. మార్కెట్ కమిటీ ఆఫీసులో ఫర్నీచర్ ధ్వంసం చేశారు.వేరు శనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా అధికారులు, వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దళారుల మోసాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆందోళనకు దిగారు. దీంతో అచ్చంపేటలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మార్కెట్ కు ఆదివారం పెద్ద సంఖ్యలో రైతులు సుమారు 32,875 బస్తాల వేరుశనగ పంటను తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు వ్యాపారులు కొనుగోళ్లు ప్రారంభించగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.7060, కనిష్ఠంగా రూ.4816 ధరను నిర్ణయించారు. వ్యాపారులు నాణ్యత పేరుతో తక్కువ ధర ఇస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కె?ట్ నిబంధనల ప్రకారం 100 గ్రాముల వేరుశనగలు ఒలిచి గింజల బరువును తూచి దాని బట్టి ధర నిర్ణయించాల్సి ఉంటుంది. అందుకు భిన్నం వ్యాపారులు చేతిలోకి కాయలు తీసుకుని నాణ్యత లేదంటూ ధరను నిర్ధారిస్తూ మోసం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వ్యాపారుల మోసాలపై ఫిర్యాదు చేసేందుకు రైతులు పెద్ద సంఖ్యలో మార్కెట్ కమిటీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ అధికారులు, వ్యాపారులను జరుగుతున్న మోసాలపై నిలదీశారు. అయితే వ్యాపారులు దుకాణాలకు తాళాలు వేసి మార్కెట్ నుంచి వెళ్లిపోయారు. గిట్టుబాటు ధర కల్పించాలని నాలుగు రోజులుగా నిరసన చేస్తున్నా పట్టించుకోవడం లేదంటూ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అరుణ కార్యాలయం చేరుకున్న అమెపై దాడికి పాల్పడ్డారు. మహిళలు ఛైర్ పర్సన్ చీర పట్టుకుని లాగుతూ మార్కెట్ ఆవరణలోని వేరుశనగ కుప్పల వద్దకు లాక్కెళ్లారు. అక్కడ అమెపై వేరుశనగలు పోస్తూ నిరసన తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ అరుణను అంబేడ్కర్ కూడలికి తీసుకొచ్చి అక్కడ సుమారు 2 గంటలపాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడి చేరుకుని నిబంధనల మేరకు నాణ్యతను పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు నచ్చజెప్పారు. దీంతో రైతుల శాంతించారు. తనపై రైతులు దాడి చేశారని అరుణ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ పై దాడి వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. రైతన్న ఆగ్రహం వస్తే అంతే అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అయితే మహిళ అని కూ?డా దాడి చేయడం సరికాదని మరికొందరు కామెంట్ చేస్తున్నారు

# వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి..

**ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన**



**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14:** ఓ బాలింత మృతి చెందడంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందంటూ మృతిరాలి బంధువులు ఆసుపత్రి ముందు ధర్నాకు దిగిన సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది. మృతురాలి బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన మ్యాడగోని మానస(24) పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన జొంగోని ప్రశాంత్ కు వివాహం జరిగింది. మానస రెండో కాన్పు కోసం సోమవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆపరేషన్ అనంతరం మానస కు విపరీతంగా నొప్పులు రావడంతో పాటు లోబీపీ ఏర్పడిన విషయాన్ని వైద్యుల దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని మృతురాలి బంధువులు ఆరోపించారు. మంగళవారం ఇక్కడి వైద్యులు మానస ను వరంగల్ లోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలిస్తున్న క్రమంలో మృతి చెందింది. మానస మృతికి జమ్మికుంట వైద్యులే కారణం అంటూ మృతదేహంతో ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న జమ్మికుంట టౌన్ ఇన్చార్జి సీఐ సురేష్, హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్ లు పోలీసు బలగాలతో ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. తన భార్య చావుకు మత్తు వైద్యుడు సుధాకర్ రావు, శ్రీరామ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు రాణి, రాములు కారణమని, మత్తు డోసు ఎక్కువ ఇవ్వడంతో పాటు, పైన పేర్కొన్న ఇద్దరు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మానస మృతి చెందిందని భర్త శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా ఈ విషయంపై ఆసుపత్రి వైద్యులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా వైద్యులు అందుబాటులో లేరు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

**బెల్లంపల్లి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోఅక్రమంగా తరలిస్తున్న రూ.35 వేల విలువైన ఏడు టేకుదుంగలను బుధవారం ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఆసిఫాబాద్ నుండిరూ.35 వేల విలువ గల 7 టేకు దుంగలను కారులోబెల్లంపల్లికి తరలిస్తున్నారు. ఈ సమాచారం తెలిసినబెల్లంపల్లి అటవీ శాఖ అధికారులు ఎఫ్ ఆర్ ఓ సుభాష్,డిప్యూటీ ఆర్ ఓ గౌరీ శంకర్, ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాస్‌పట్టుకున్నారు. కారును స్వాధీనం చేసుకొని ఎస్ఆర్ఎకార్యాలయానికి తరలించారు.

# వైఎస్ షర్మిల, సునీతలపై పోస్టులు..

**వ్యక్తిని అదుపులోకి తీసుకున్న కడప జిల్లా పోలీసులు**

అమరావతి : పులివెందులకు చెందిన వర్రా రవీంద్ర రెడ్డి పేరుతో వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మ, సునీత రెడ్డిలపై అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వ్యక్తిని కడప జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకుని మీడియా ముందు ప్రవేశపెట్టారు. సోషల్ మీడియాలో వర్రా రవీంద్రకు విశాఖపట్నంనకు చెందిన తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఉదయ్ భూషణ్‌కు మధ్య పోస్టుల విషయంలో చాటింగ్ జరిగింది. దీంతో వర్రా రవీంద్రను ఎలాగైనా ఇరికించాలనే ఉద్దేశంతో షర్మిల, సునీత, విజయమ్మలపై అసభ్య పోస్టులు పెట్టేలా చేసిందని పోలీసుల విచారణలో తేలింది. వైజాగ్ కు చెందిన ఉదయ్ భూషణ్ అనే వ్యక్తిని కడప జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. పోస్టుల మధ్య వచ్చిన పంచాయతీ ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి అసభ్య పోస్టులు పెట్టే వరకు వెళ్లింది. అసలు విషయంలోకి వెళితే, గత కొంత కాలంగా వర్రా రవీంద్ర రెడ్డి పేరుతో ఫేక్ ఫేస్ బుక్ అకౌంట్ క్రియేట్ చేసి ప్రముఖులపై తప్పుడు పోస్టులు చేస్తున్నారంటూ వర్రా రవీంద్ర రెడ్డి కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు వైజాగ్ పట్టణం మహారాణి పేటకు చెందిన పినపాల ఉదయ్ భూషణ్ ఈ పనికి ఒడిగడుతున్నట్లు గుర్తించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తగా వర్రా రవీంద్ర రెడ్డి పేరుతో తప్పుడు పోస్టులు పెట్టి అతనిపై దుష్ప్రచారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వర్ర రవీంద్రారెడ్డికి అలానే ఉదయ్ భూషణ్‌కు సోషల్ మీడియాలో జరిగిన వాగ్వావాదం వల్లే ఉదయ భూషణ్ వర్ర రవి పేరుతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశాడని పోలీసులు తెలిపారు. అందులో వైయస్ షర్మిల, సునీత, విజయమ్మలపై అసభ్యకర పోస్టులు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే అసభ్యకర పోస్టులపై సునీత హైదరాబాద్‌లోని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. షర్మిల కూడా దీనిపై ఘాటుగానే స్పందించారు.అయితే ఆ పోస్టులు తాను పెట్టలేదని రవీంద్ర కడప జిల్లా ఎస్పీని ఆశ్రయించడంతో అసలు కథ బయటపడింది. దీంతో ఉదయ్ భూషణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఎవరు చేసినా సైబర్ నేరం కేసులు పెడతామని హెచ్చరించారు అడిషనల్ ఎస్పీ సుధాకర్. ఉదయ్ భూషణ్ వెనుక ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

అనుకూలంగా వుంది. దేశవ్యాప్తంగా 11 జాతీయ, కార్మిక సంఘాలు, 550 రైతు సంఘాలకు పాతినిధ్యం వహిస్తున్న కిసాన్ సంయుక్త మోర్చా, అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, కౌలుదారుల సంఘం ఫిబ్రవరి 16న జాతీయ సమ్మె, గ్రామీణ బంద్‌కు పిలుపు నిచ్చాయి. ఈ సమ్మెపై విస్తృత ప్రచారం జరగాలి. ప్రతి కార్మికుడు, వారి కుటుంబానికి, రైతాంగానికి మోడీ విధానాలకు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేయాలి. అన్ని జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ఫిబ్రవరి 16న సమ్మె అనంతరం ర్యాలీలు, సభలు జరపాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్‌కు "భారత రత్న" బిరుదు ప్రకటించింది. కానీ అయన ప్రతిపాదించిన కనీస మద్దతు ధరను గత ప్రభుత్వాలు, నేటి బిజెపి ప్రభుత్వం పూర్తిగా తిరస్కరించాయి. బిరుదులు ఇవ్వడం తేలిక కావచ్చు. కానీ రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వాలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయి. డా॥స్వామినాథన్ రైతాంగానికి మేలు చేసే విధానాన్ని సమగ్రంగా అధ్యయం చేసి ప్రకటించారు. మద్దతు ధర అంటే రైతు పంటను పండించేదానికి అయ్యే ఖర్చు, రైతు కుటుంబం చేసే శ్రమకు అదనంగా 50 శాతం జోడించాలని వివరించారు. ఇది అమలు కానందునే వ్యవసాయం నేడు దివాలా తీసింది. నేటికి భారతదేశంలో ప్రజలు 65 శాతం వ్యవసాయంపైనే ఉపాధికి ఆధారపడి వున్నారు. ఇది అమెరికాలో 2 శాతం మాత్రమే. ఒక మహాకవి చెప్పినట్లు ప్రతి మెతుకులోనూ రైతు శ్రమ ఉంటుంది. రైతు శ్రమకు ప్రభుత్వ విధానాలు నేడు విలువ లేకుండా చేసాయి. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు వ్యవసాయాన్ని వదిలి పొట్ట కోసం వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడింది. సమాజంలో వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలి, కౌలు రైతు, చిన్న, మధ్యతరగతి రైతులకు ప్రభుత్వం ఇటువంటి సహాయాన్ని అందించడం లేదు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన అమెరికా, జపాన్‌తో సహా అన్ని దేశాలలో రైతాంగానికి రాయితీలిస్తున్నారు. అయితే మన దేశంలో రైతాంగానికి నేడు ఆధారం లేకపోగా కనీస గౌరవం కూడా దక్కడం లేదని వాపోతున్నారు. వ్యవసాయంపై ఆధారపడిన యువకులకు ఉపాధి కరువైంది. రైతు యువకులను పెళ్ళి చేసుకోవడానికి ఆడపిల్లలు ఇష్టపడడం లేదు. స్వాతంత్ర్యానంతరం ఎన్నడూ జరగనంతగా 2021-22లో అ సేతుహిమాచలమూ 3 రైతు నల్లచట్టాలకు వ్యతిరేకంగా లక్షలాది మంది రైతాంగం మహా ఉద్యమం నడిపారు. ఈ లోగా ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ప్రధానమంత్రి మోడీ దిగివచ్చి "మాఫ్‌కీజియే" (క్షమించండి) అని రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలు వెనక్కు తీసుకుంటామని, రైతులకు

కార్పొరేట్ల వశమవుతాయి. ప్రపంచ బ్యాంకు ఆదేశంతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడల్ భూమి హక్కుల చట్టం రూపొందించింది (మన రాష్ట్ర ప్రభుత్వం దానిని చట్టం చేసింది. ఈ చట్టం అమలైతే రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది). ఆహార భద్రతా చట్టాన్ని నిర్వీర్యం చేస్తోంది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీము తొలగించింది. ఈ కాలంలో బడ్జెట్‌లలో వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.లక్ష కోట్లు వెనక్కి తీసుకుంది. ఫలితంగా రోజురోజుకూ సాగు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పెట్టుబడులు కూడా తిరిగిరాని రైతాంగం, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు తల్లడిల్లిపోతున్నారు. ఈ కాలంలో వారి ఆత్మహత్యలు 20 శాతం పెరిగాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ బంద్ జరుగుతున్నది.

భారతదేశంలో గత పదేళ్ళ నుండి మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నది. "దేశం వెలిగిపోతున్నది", సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో వున్న నల్లధనాన్ని రప్పించి దేశంలో ప్రజలకు పంచడం, మేకిన్ ఇండియా, ఇటీవల అమృత కాల్ లాంటి వంద రకాల నినాదాలతో ఒకవైపు బిజెపి తప్పుడు ప్రచారం చేస్తున్నది. ఇదంతా ప్రజలను మోసగించడానికి చేసే ప్రచార ఆర్భాటమే. మరోవైపు కార్పొరేట్లకు అనుకూలంగా అన్ని విధాలా దేశసంపదను దోచిపెడుతున్నది. ఇటీవల ప్రకటించిన ఆఖరి బడ్జెట్ కూడా కార్పొరేట్లకు పూర్తి అనుకూలంగా వుంది. ఉపాధి హామీ నిధులు పెంచలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఎరువులపై?ప్రత్యేకంగా రైతులకు అవసరమైన యూరియాపై ఇచ్చే సబ్సిడీ రూ.62445 కోట్లు కోత విధించింది. ప్రజల ఆహార భద్రతకు కేటాయింపులో రూ.60470 కోట్లు కోత విధించింది. పేద ప్రజల కోసం నిర్దేశించిన ఉపాధి హామీ పథకానికి రూ.4806 కోట్లు కోత విధించింది. కేంద్ర ప్రభుత్వం గతంలోనే ధాన్య సేకరణను ఉపసంహరించింది. ఈ ఏడాది గోధుమ సేకరణకు కూడా కోత విధించింది. ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాలను నిల్వ ఉంచే ఎఫ్‌సిఐ తదితర గోదాములను 30 సంవత్సరాలకు అదానీ, అంబానీలకు లీజుకు కట్టబెట్టింది. రైల్వే ప్రైవేటీకరణకు పెద్ద పీట వేసింది. సామాన్య ప్రజల ఆశలు అడియాసలయ్యాయి. కనీసం పన్ను రాయితీలు వస్తామని ఆశించిన కార్మికులు నిరాశకు గురయ్యారు. కార్మిక వర్గం స్వాతంత్ర్యం ముందు నుండి సాధించుకున్న కార్మిక హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తున్నది. కేంద్ర బిజెపి విధానాలపై కార్మిక వర్గం పోరాడుతున్నది. అందుకే ముందుగా కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చింది. కార్మిక చట్టాలోని సారాన్ని తీసివేసింది. సమ్మె హక్కును హరించింది. అయినా గత పదేళ్ళలో కార్మిక వర్గం అనేక అద్భుతమైన పోరాటాలు



సాగించింది. దేశంలోనే అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తాం లేదా మూసివేస్తామని అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో పదేపదే ప్రకటించారు. కార్మికవర్గ పోరాటాల ఫలితంగా ఒక్క భారీ ప్రభుత్వరంగ పరిశ్రమను కూడ అమ్మలేకపోయారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో గత 1100 రోజుల నుండి జరుగుతున్న నిరవధిక పోరాటం అందులో భాగమే. భారీ పరిశ్రమల పూర్తి వాటాలను అమ్మడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. అందువలన పరిశ్రమలను ముక్కలుగా చేసి అమ్మడంలో భాగంగా జాతీయ హైవే రోడ్డులు, రైల్వేలు, విద్యుత్ రంగాలను ముక్కలు చేసి అమ్మాలని ప్రయత్నిస్తున్నది. దీనినే జాతీయ మోనిటైజేషన్ పైప్‌లైన్ అని కేంద్ర ప్రభుత్వం నామకరణ చేసింది. గత పది సంవత్సరాల మోడీ పాలన కాలంలో అత్యంత ధనవంతులైన కార్పొరేట్లకు రూ.15.32 లక్షల కోట్ల రుణ మాఫీ చేశారు. వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా వుండగా రైతులకు దేశవ్యాప్తంగా కేవలం రూ.10 వేల కోట్లు రుణా మాఫీ చేసినందుకే అ నాడు బిజెపి గగ్గోలు పెట్టింది. అస్తుల దివాళా చట్టాన్ని తీసుకువచ్చి బ్యాంకుల నుంచి అప్పులు తీసుకున్న ధనవంతులకు అప్పులు చెల్లించకుండా ఎగ్గొట్టే అవకాశాలు కల్పించారు. ఈ చట్టం కింద దివాళా ప్రకటించిన 265 కంపెనీల నుంచి కేవలం 27 శాతం అస్తులు మాత్రమే రాబట్టారు. 73 శాతం అధికారికంగా చెల్లించకుండా అనుమతించారు. సామ్‌సంగ్, విస్ట్రాన్ లాంటి విదేశీ కంపెనీలకు 1.97 లక్షల కోట్ల రాయితీలిచ్చారు. ఇదంతా ప్రజల సొమ్ము. ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులు ధనవంతులకు కట్టబెట్టే కుట్ర ఇది. అయిల్, గ్యాస్ నిక్షేపాల అమ్మకంలో 2023లో 2.23 లక్షల స్క్వేర్ కి.మీటర్ల ఏరియాలోని 26 బ్లాక్‌లను ప్రైవేటు కంపెనీలకు కారుచౌకగా కేంద్ర ప్రభుత్వం అమ్మింది. భారతదేశంలోని ప్రతి 500 కి.మీటర్ల సముద్రతీరంలో ఒక పోర్టును అదానీకి కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. మారక ద్రవ్యాల ఎగుమతి, దిగుమతులకు కేంద్రంగా వున్న ముంద్రాపోర్టు, అంధ్రప్రదేశ్ లోని క్రిష్ణపట్నం, గంగవరం పోర్టులు ఈ కోవకు చెందినవే. కేంద్ర గనుల శాఖమంత్రి ప్రైవేటు కంపెనీలకు గనుల తవ్వకల్లో 25 శాతం ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని, యజమానులు చెల్లించవలసిన 12 శాతం రాయల్టీని 3 శాతానికి తగ్గిస్తూ ప్రకటన చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు కార్మికులు రైతులకు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోన్నది. వున్న హక్కులను కబళించే విధానాలు కొనసాగుతున్నాయి. మరోవైపున ప్రజలను మతం పేరుతో చీల్చే భావజాలన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నది. అయోధ్యలో నిర్మించిన రామమందిరంపై గత అరు మాసాలు చేసిన భారీ ప్రచారం ఇందులో భాగమే. మీడియా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నది. మతాన్ని రాజకీయాలకు జోడించి ప్రచారాన్ని సాగిస్తున్నది. జనవరి 22న అయోధ్య రామాలయంపై దేశమంతా అర్‌ఎస్‌ఎస్ ద్వారా రామభజన చేయించింది. జనవరి 23న మోడీ దర్శనం కోసం రాజకీయ నాయకులంతా ఎదురు చూసే మోడీ భజన చేయించింది. మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా బారికేడ్ల వెనుక నుంచి మోడీ గారి దర్శనం కోసం ఎదురు చూశారు. గాజాపై దాడి చేసి 26 వేల మందిని ఊచకోత కోసిన ఇజ్రాయిల్? అ నరమేధాన్ని ఇంకా కొనసాగిస్తున్నది. కానీ భారత ప్రభుత్వం దీన్ని ముస్లిం వ్యతిరేక ప్రచారంగా మలచడం దారుణం. నూతన విద్యా విధానం పేరుతో చరిత్ర, సైన్స్ సిలబస్‌లో డ్వారిన్ సిద్ధాంతాన్ని తొలగించాలని చూడడం, మణిపూర్‌లో ఒక తెగకు వ్యతిరేకంగా మరో తెగను రెచ్చగొట్టి మారణహోమం సృష్టించడం బిజెపి మతోన్మాద కుట్రలకు మచ్చుతునకలు. పదమూడు నెలలు పోరాడి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయించిన అనుభవం మన ముందున్నది. ఇటీవలే మన రాష్ట్రంలో అంగన్‌వాడీ మహిళలు నిర్బంధాలను లెక్క చేయకుండా పోరాడి తమ కోర్కెలు సాధించుకోవడం చూశాం. ఈ రెండు సందర్భాల్లోనూ రైతాంగానికి కార్మిక వర్గమూ?కార్మిక వర్గానికి రైతాంగమూ తోడుగా నిలబడింది. ఈ అనుభవాలతో గ్రామీణ ప్రజానీకాన్ని, కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి పోరాటం సాగించాల్సి ఉంది. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతున్నాము.


# భారీగా తగ్గిన ద్రవ్యోల్బణం



ముంబై, : ద్రవ్యోల్బణం కాలంతో పాటు పెరుగుతూనే ఉంటుంది. అలా మన దేశంలో తాజాగా రిటైల్ ద్రవ్యోల్బణం గతేడాది డిసెంబరు నెలతో పోలిస్తే ఈ ఏడాది జనవరి నెలలో కాస్త తగ్గింది. డిసెంబరులో 5.69 శాతం ఉండగా.. 2024 జనవరిలో 5.10 శాతానికి తగ్గింది. అంటే ఒక్క నెల వ్యవధిలోనే ఈ మార్పు కనిపించింది. 5.10 శాతం అనేది దాదాపు మూడు నెలల కనిష్ఠ స్థాయి. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన తాజా డేటా ప్రకారం.. ఈ విషయం వెల్లడి అయింది. అయితే, దేశంలో ఆహార, పానీయాల (బేవరేజెస్) ద్రవ్యోల్బణం జనవరిలో 8.3 శాతంగా నమోదైందని ఎన్ఎస్ఓ డేటా వివరించింది. ఇది అంతకు ముందు నెల అంటే డిసెంబరులో 8.70 శాతంగా ఉందని స్పష్టం చేసింది.గత వారం తాజా ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో సెంట్రల్ బ్యాంక్ 2023-24 ఏడాదికి గానూ రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. ప్రస్తుత త్రైమాసికానికి (జనవరి- మార్చి), ఇది అంతకుముందు ఉన్న 5.2 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. రాబోయే అర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం అంచనాను 4.5 శాతం అంచనాగానే ఉంచారు. వచ్చే అర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 5 శాతం, రెండో త్రైమాసికంలో 4 శాతం, మూడో త్రైమాసికంలో 4.6 శాతం, నాలుగో త్రైమాసికంలో 4.7 శాతంగా ఉంటుందని అంచనా వేశారు.అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఎంపిక చేసిన 1,114 పట్టణ ప్రాంతాల్లోని మార్కెట్‌లతో పాటు మరో 1,181 గ్రామీణ ప్రాంతాల మార్కెట్లలో అధ్యయనం చేశారు. ఎన్ఎస్ఓ, మినిస్ట్రీ అఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కు చెందిన ఫీల్డ్ అపరేషన్స్ పరిశీలించారు. వీరు అయా మార్కెట్లలో వ్యక్తిగతంగా సందర్శించి ప్రతి వారం రోస్టర్‌లో ధరను నమోదు చేసుకున్నారు. అలాజనవరి నెలలో ఎంపిక చేసిన వాటిలో 99.8 శాతం గ్రామాలు.. 98.5 శాతం పట్టణ మార్కెట్‌ల నుంచి ధరలను సేకరించింది. మరోవైపు డిసెంబర్‌లో భారత పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 3.8 శాతం వృద్ధి చెందిందని ఎన్ఎస్ఓ డేటా వెల్లడించింది.

# రైతు మాఫీ దిశగా వ్యూహాలు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే రైతులు తీసుకున్న రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తయినందున హామీలు నెరవేర్చడంపై రేవంత్ సర్కార్ దృష్టిపెట్టింది. ఈ క్రమంలో రుణమాఫీ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో కీలక అప్‌డేట్ బయలకు వచ్చింది. ఇందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది.రైతు రుణమాఫీ అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కీలకమైనది. ఇది అమలు చేయని కారణంగానే గత బీఅర్ఎస ప్రభుత్వం ఓడిపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ అమలు చేయకుంటే సర్కార్‌కు ఇబ్బందులు తప్పవు. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది. అందుకే వీలైనంత త్వరగా రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రుణమాఫీపై లక్షల మంది ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల బడ్జెట్‌ప్రసంగంలోనూ డిప్యూటీ సీఎం, అర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే రుణమాఫీ జరుగుందని ప్రకటించారు.ఈ క్రమంలో ధరణి కమిటీ సభ్యుడు ఎం.కోదండరెడ్డి రైతు రుణమాఫీపై




కీలక విషయాన్ని వెల్లడించారు. రైతులకు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అధికారులు రైతుల రుణాల వివరాలు సేకరిస్తున్నారని చెప్పారు. పూర్తి సమాచారం సేకరించగానే రుణ మాఫీ జరుగుతుందని వెల్లడించారు.ఇప్పటికే రెండు హామీలు అమలు చేస్తున్న సర్కార్, మరో రెండు హామీలు గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ హామీలు నెరవేర్చేందుకు సిద్ధమైంది. తాజాగా రుణ మాఫీకి కూడా కసరత్తు ప్రారంభించింది.

# జోగులాంబ నమోస్తుతే..





అలంపూర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న అలంపూర్ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. బుధవారం వసంత పంచమిని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు జోగులాంబ అమ్మవారి అలయంలోని యాగశాల నందు ఇత్య హోమములు, అనంతరం మహా పూర్ణాహుతి కలశ ఉద్వాసన సహస్ర ఘటనలకు అవాహన అర్చన నిర్వహించారు. జోగులాంబ అమ్మవారి మూలమూర్తికి అవబృద పాపానం, పంచామృతాభిషేకం నిర్వహించారు. జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం అరంభం కావడంతో ఒక్కసారిగా జోగులాంబ దేవి భక్తులు భక్తి పారవశ్యంతో నినాదాలు చేశారు. 10 గంటల నుంచి 2 గంటల వరకు క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి కలశాలతో అమ్మవారి అలయానికి చేరుకుని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పంచామృత కళాశాలతో అమ్మవారి అలయానికి చేరుకోవడంతో అలయ ప్రాంగణం మొత్తం భక్తుల సందడి నెలకొంది. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపులో భాగంగా సాయంత్రం 4:30 గంటలకు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు శాంతి కల్యాణోత్సవాన్ని వేద మంత్రాలతో నిర్వహించారు. ఈ శాంతి కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వీక్షించారు.

**జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం ప్రత్యేకత:** సాధారణ రోజుల్లో అమ్మవారికి జరిగే అభిషేక కార్యక్రమాలను భక్తులు ఎవరు వీక్షించే అవకాశం ఉండదు. ప్రతినిత్యం స్వర్ణ ఆభరణాల అలంకరణల మధ్య మాత్రమే జోగులాంబ అమ్మవారిని దర్శించగలుగుతాము. అయితే అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా వసంత పంచమి రోజు మాత్రమే ఎలాంటి అలంకరణ లేకుండా సహజసిద్ధమైన అమ్మవారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించుకుని అభిషేకించే భాగ్యం భక్తులకు కలుగుతుంది. దీన్ని అమ్మవారి నిజరూప దర్శనం గా భక్తులు భావిస్తారు. జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో జోగులాంబ జాతర నిర్వహించారు. భక్తులకు పుష్కర ఘాట్ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఏపీ సెట్స్ 2024 షెడ్యూల్ విడుదల

అమరావతియదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: అమరావతి, ఫిబ్రవరి 14: అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ను ఉన్నతవిద్యామండలి ప్రకటించింది. ఏ పరీక్షలు ఏ యూనివర్సిటీ నిర్వహిస్తోంది, అయా పరీక్షలకు కన్వీనర్లు ఎవరనేది కూడా ఉన్నతవిద్యామండలి ప్రకటించింది. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ అగ్రికల్చర్ ఫార్మాసి కోర్సులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను కాకినాడ జేఎన్టీయూ నిర్వహించనుంది.ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను అనంతపురం జేఎన్టీయూ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల కోసం ఐసెట్‌ను శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, పీజీఈసెట్ ను వెంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించనుంది. ఎడ్ సెట్‌ను అంధ్రా యూనివర్సిటీ, లా సెట్ ను నాగార్జున యూనివర్సిటీ నిర్వహించనున్నాయి. పీజీ సెట్‌ను అంధ్రా యూనివర్సిటీ, పీఈ సెట్‌ను నాగార్జున యూనివర్సిటీ, ఎడ్ సెట్‌ను వైఎస్సార్ అర్కిటెక్చర్ యూనివర్సిటీ నిర్వహించనున్నాయి. అన్ని పరీక్షలు అన్ లైన్ విధానంలో మాత్రమే జరగనున్నాయి.





దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తీ సురేష్. జాన్వీ, కీర్తీ మధ్య జరిగిన సంభాషణ అకట్టుకుంటోంది.
దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి

తెలుగు, తమిళ్, హిందీను దాటేసి హాలీవుడ్ తలుపు తట్టేశారు తెలుగమ్మాయి శోభిత.కథ వినగానే డిఫరెంట్‌గా అనిపిస్తే చాలు, ఇంకా కూడా భాషలను, సరిహద్దులను గురించి అలోచించే పరిస్థితి లేదంటున్నారు శోభిత. లేటెస్ట్ ప్రాజెక్ట్ మంకీ మ్యాన్ తన మీద తనకున్న నమ్మకాన్ని మరింతగా పెంచిందని చెప్పారు. యాక్టింగ్‌కి స్కోప్ ఉన్న కేరక్టర్ చేసినప్పుడు ఆ ఆనందమే వేరుగా ఉంటుందని అంటున్నారు శోభిత. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తీ సురేష్. ఆమె హీరోయిన్‌గా అట్లీ ప్రొడక్షన్‌లో నటిస్తున్న బేబీ జాన్. ఈ టీజర్ గురించి కీర్తీ పెట్టిన స్టేటస్‌కి జాన్వీ స్పందించారు.అందులోనూ హీరో వరుణ్‌ధావన్ సెంట్రిక్‌గా ఇంట్రస్టింగ్ కాన్వర్షేషన్ నడిచింది. ఎక్స్ క్యూజ్‌మీ బేబీ జాన్, వాట్ హావ్ యు డన్ టు బేబీ వరుణ్ ధావన్ అంటూ జాన్వీ ప్రశ్నించారు. ఇందుకు... 'దేర్ ఈజ్ నో బేబీ వరుణ్‌ధావన్" అంటూ సరదాగా స్పందించారు కీర్తి. జాన్వీ, కీర్తీ మధ్య జరిగిన సంభాషణ అకట్టుకుంటోంది.

# అందుకే మొదటి భార్యతో విడిపోయాను



సీనియర్ నటుడు సురేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోగా ఆయన నటించిన సినిమాలు అన్ని మంచి హిట్స్ అందుకున్నాయి. ఇక హీరోగానే కాకుండా విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎన్నో మంచి పాత్రల్లో కూడా నటించాడు. ప్రస్తుతం అన్ని భాషల్లో ఆయన మంచి పాత్రలను ఎంచుకొని కెరీర్ ను కొనసాగిస్తున్నాడు. ఇక వయస్సు పైబడడంతో కొద్దిగా చిక్కిపోయిన సురేష్.. అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో సురేష్ తన కెరీర్ తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకున్నాడు. సురేష్ కు 21 ఏళ్లకే పెళ్లి అయ్యింది. హరితా రెడ్డి అనే అమ్మాయిని సురేష్ వివాహం చేసుకున్నాడు. అమె వయస్సు అప్పటికి 18. అమె కూడా ఇండస్ట్రీలోనే ఉండేది. వీరికి ఒక బాబు. ఇక కొన్నేళ్ల తరువాత వీరు విడిపోయారు. అ తరువాత సురేష్.. దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడాడు. ఇకపోతే ఇప్పటివరకు ఆయన తన మొదటి భార్యకు ఎందుకు విడాకులు ఇచ్చాడు అనేది బయటపెట్టలేదు. ఈ ఇంటర్వ్యూలో ఆ విషయాలను పంచుకున్నాడు. " నా మొదటి భార్య పేరు హరితా రెడ్డి. అమెకు 18 ఏళ్ళు ఉన్నప్పుడే నాకు ఇచ్చి పెళ్లి చేశారు. అమెకేమో పై చదువులు చదువుకొని అమెరికాలో సెటిల్ అవ్వాలని ఉండేది. నేనేమో సినిమాలు అంటూ తిరిగేవాడిని. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవు. తన ఇష్టాన్ని నేను గౌరవించాను. అమె చదువుకొని అమెరికాలో సెటిల్ అయ్యింది. విడాకులు తీసుకున్నాకా అక్కడే రెండో పెళ్లి చేసుకుంది. తన అస్తి, నా అస్తి అని చూడలేదు.. ఉన్న అస్తిలో ఇద్దరం చెరో సగం తీసుకున్నాం. ఇక నేను దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడను. భార్యాభర్తలుగా మాత్రమే మేము విడిపోయాము. స్నేహితులుగా ఎప్పుడు కలిసే ఉన్నాం. హరిత భర్త చాలా మంచివాడు. నా కొడుకును కూడా ఎంతో బాగా చూసుకుంటాడు. నేను అమెరికా వెళ్ళినప్పుడల్లా వాళ్ళ ఇంట్లోనే ఉంటాను. వారు ఇండియా వస్తే మా ఇంట్లో ఉంటారు. బంధం విడిపోయినా స్నేహం మాత్రం ఎప్పుడు మా మధ్య ఉంది" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## వెబ్ సిరీస్ ల్లో నటిస్తున్న ప్రియమణి




ప్రియమణి ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. రావణ్ చిత్రం ద్వారా హిందీ చిత్రసీమ లోకి అడుగు పెట్టింది. ఇక తెలుగులో ఎవరే అతగాడు తో ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన యమదొంగ తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. నిజానికి జగపతి బాబు హీరోగా నటించిన పెళ్ళైన కొత్తలో అనే తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'యమదొంగ'లో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి తెలుగు ప్రేక్షకుల మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించుకుంది. అప్పటి వరకూ తెలుగింటి అమ్మాయిలా ఉన్న ప్రియ ద్రోణాతో గ్లామర్ డాల్ అవతారమెత్తింది. ఈ లో ఏకంగా బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. అప్పట్నుంచి మిత్రుడు, ప్రవరాఖ్యుడు, శంభో శివ శంభో, సాధ్యం, గోలీమార్, రగడ, రాజ్, రక్తచరిత్ర.. ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి ప్రశంసలు పొందింది.ఇక ఇప్పుడు పలు ల్లో కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ భామ. ఇప్పుడు వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తుంది. అహాలో టెలికాస్ట్ కానున్న భామాకలాపం సిరీస్ తో ప్రేక్షకులను అలరించనుంది ప్రియమణి. తాజాగా ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



## జై హనుమాన్ హీరోగా కెజిఎఫ్ యష్?

ఈ ఏడాది సంక్రాంతికి విడుదలై భారీ విజయాన్ని అందుకున్న సినిమా హనుమాన్.. ఎటువంటి అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్ ను షేక్ చేసింది.. తేజ సజ్జా హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ సోషియో ఫాంటసీ సూపర్ హీరో చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతం చేసింది.. హనుమాన్ చిత్ర విజువల్స్ అబ్బురపరిచాయి. కేవలం రూ. 50 కోట్ల బడ్జెట్ లో ఇంత క్వాలిటీ విజువల్స్ ఏమిటని జనాలు నోరెళ్లబెట్టారు.. స్టార్ డైరెక్టర్స్ కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించారు.. ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో వినిపిస్తుంది. ఈ మూవీ వరల్డ్ వైడ్ రూ. 300 కోట్ల వసూళ్లు రాబట్టింది. తేజ సజ్జా వంటి ఒక యంగ్ హీరో చిత్రం ఈ స్థాయి వసూళ్లు సాధించడం ఊహించని పరిణామం. కేవలం కంటెంట్ ఆధారంగా హనుమాన్ భారీ వసూళ్లు రాబట్టింది. కాగా హనుమాన్ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ఇప్పటికే ప్రకటించాడు. జై హనుమాన్ టైటిల్ తో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుంది.. అయితే ఈ సినిమాలో హనుమాన్ హీరో గా కథ మొత్తం ఉంటుందని డైరెక్టర్ చెప్పారు.. ఇక ఆ పాత్ర కోసం ఒక స్టార్ హీరోను దించుతున్నట్లు చెబుతున్నారు.. హనుమాన్ లో ఫేస్ సరిగా రివీల్ చేయకపోయినప్పటికీ హనుమాన్ పాత్ర చేసింది రానా అని కథనాలు వెలువడ్డాయి. దీంతో జై హనుమాన్ హీరో రానా అని జనాలు ఫిక్స్ అయ్యారు. అయితే ఈ ప్రాజెక్ట్ హీరోగా యష్ ని తీసుకోవాలని అనుకుంటున్నారట%ఠా% భారీ బడ్జెట్ మూవీ కావడంతో యష్ ని లైన్లోకి తెస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.. కానీ ఈ వార్త మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది%ఠా% త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ రానుందని తెలుస్తుంది




మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త అలస్యమైనా ప్రజెంట్ ఈ ను అడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్.

డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ అడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. లైగర్ తో నిరాశపరిచిన పూరి జగన్నాథ్ షార్ట్ గ్యాప్ తరువాత తన సూపర్ హిట్ కు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్ హీరోగా సూపర్ హిట్ ఇచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో పార్ట్ 2ను ప్లాన్ చేస్తున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయిన రోజే రిలీజ్ డేట్ కూడా లాక్ చేసిన పూరి. లైగర్ తో తొలిసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేసిన పూరి, ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు.దీంతో నెక్ట్స్ తో టార్గెట్ మిస్ కాకూడదని గట్టిగా ఫిక్స్ అయిన డాషింగ్ డైరెక్టర్. హిట్ ఫార్ములాకు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో సూపర్ హిట్ అయిన ఇస్మార్ట్ శంకర్.మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. కాస్త అలస్యమైనా ప్రజెంట్ ఈ ను అడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్.డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ అడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. పాన్ ఇండియా రిలీజ్ అంటే మినిమమ్ నెలన్నర ముందు నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ అవ్వాలి. కానీ డబుల్ ఇస్మార్ట్ టీమ్ మాత్రం ఇంత వరకు అ ఊసే ఎత్తటం లేదు. అసలు షూటింగ్ స్టేటస్ ఏంటన్న విషయంలో కూడా క్లారిటీ లేదు. మరి ఇప్పటికైనా పూరి టీమ్ ప్రమోషన్స్ షురూ చేస్తుందేమో చూడాలి.

# బాలీవుడ్ యాక్షన్ మూవీ త్వరలో ఓటీటీ స్ట్రీమింగ్ కి !!




హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ జంటగా నటించిన బాలీవుడ్ యాక్షన్ మూవీ ఫైటర్. ఈ మూవీకి సిద్ధార్థ్ అనంద్ దర్శకత్వం వహించాడు. గతేడాది దర్శకుడు సిద్ధార్థ్ అనంద్ షారుక్ ఖాన్ హీరోగా తెరకెక్కించిన పఠాన్ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది.దీనితో ఫైటర్ మూవీకి విడుదలకు ముందు భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి..భారీ అంచనాలతో ఈ ఏడాది రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ అయిన ఫైటర్ మూవీకి మిక్స్ టాక్ వచ్చింది. 19 రోజుల్లో ఈ మూవీ రూ.340 కోట్లు వసూలు చేసింది. సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం అద్భుతాలు చేయలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ రిలీజ్ కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా ఓటీటీ హక్కులను సొంతం చేసుకుంది.అయితేఫైటర్ మూవీ జనవరి 25న థియేటర్లలోకి రాగా.. రెండు నెలలోపే అంటే మార్చి 21న నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.అయితే దీనిపై ఇప్పటి వరకూ అధికారిక సమాచారం ఏదీ రాలేదు. ఈ చిత్రంలో అనిల్ కపూర్ ఓ కీలకమైన పాత్ర పోషించారు.ఫైటర్ మూవీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాహసాల చుట్టూ తిరుగుతుంది. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా వచ్చిన మరో బాలీవుడ్ సినిమా కావడంతో ఆ దేశం నుంచి ఈ మూవీపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయితే వీటికి మూవీ టీమ్ గట్టిగానే సమాధానం ఇచ్చింది.అయితే ఫైటర్ మూవీ ఈ మధ్య వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ఎవరిపై చిత్రీకరించారో అదే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మూవీ టీమ్ కి పెద్ద షాక్ ఇచ్చింది. ఫైటర్ చిత్రంలో హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యూనిఫాం ధరించి లిప్ లాక్ సన్నివేశాల్లో నటించారు. దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఐఏఎఫ్ అధికారి వింగ్ కమాండర్ సౌమ్యదీప్ దాస్ నోటీసులు పంపించారు. ఐఏఎఫ్ యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, విధి నిర్వహణ, దేశ భద్రత మరియు నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు బలమైన చిహ్నామని ఆ నోటీసులో వారు పేర్కొన్నారు.అలాంటి ఉన్నతమైన దుస్తులు ధరించి లిప్ కిస్ పెట్టుకోవడం, శృంగారంతో బంధాలను ప్రోత్సహించే సన్నివేశానికి ఉపయోగించడం అంటే వాయుసేన అధికారులను కించపరచడమే అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# మార్చ్ 29న ఆడియన్స్ ముందుకి టిల్లు స్క్వేర్




డీజే టిల్లు సినిమాతో యూత్ ని విపరీతంగా ఎంటర్టైన్ చేసాడు సిద్ధూ జొన్నలగడ్డ. ఈ సినిమా ఒక డ్రగ్ లా ఆడియన్స్ ని ఎక్కేసింది. రాధిక అనే పేరుని అబ్బాయిలు తెగ వాడేశారు. డీజే టిల్లు సినిమా డైలాగులు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటాయి. ఆ రేంజ్ హిట్ అయిన ఈ సినిమాకి సీక్వెల్ ని రెడీ చేసే పనిలో ఉన్నాడు సిద్ధూ జొన్నలగడ్డ. మార్చ్ 29న టిల్లు స్క్వేర్ ఆడియన్స్ ముందుకి రానుంది. నేహా స్థానంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సీక్వెల్ పై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. సిద్ధూ మాత్రం టిల్లు స్క్వేర్ పైన చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. మరి మార్చ్ 29న టిల్లు స్క్వేర్ ఎలాంటి రిజల్ట్ ని సొంతం చేసుకుంటుంది అనేది చూడాలి. అయితే టిల్లు వచ్చిన వారం రోజులకి ఫ్యామిలీ స్టార్ సినిమాతో విజయ్ దేవరకొండ ఆడియన్స్ ముందుకి వస్తున్నాడు. ది ఫ్యామిలీ స్టార్ సినిమా కారణంగా టిల్లు స్క్వేర్ లాంగ్ రన్ కి సమస్యలు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే సిద్ధూ జొన్నలగడ్డ మరో రెండు సినిమాలకి ప్యారలెల్ గా వర్కౌట్ చేస్తున్నాడు. ఇందులో తెలుసు కదా ఒకటైతే మరొకటి జాక్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో "జాక్%ఠా% కొంచెం క్రాక్" సినిమా తెరకెక్కుతుంది. ఇటీవలే టైటిల్ అనౌన్స్మెంట్ జరుపుకోని రెగ్యులర్ షూటింగ్ కూడా జరుపుకుంటున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ కొంచెం గ్యాప్ తర్వాత మళ్లీ స్టార్ట్ అయ్యింది. ఈరోజు నుంచి హైదరాబాద్ లో జాక్ కొత్త షెడ్యూల్ స్టార్ట్ అవనుంది. దాదాపు 35 రోజుల పాటు జరగనున్న ఈ షెడ్యూల్ తో జాక్ సినిమా 65% కంప్లీట్ అవుతుందని సమాచారం. ఈ షెడ్యూల్ లో టాకీతో పాటు యాక్షన్ పార్ట్ ని కూడా తెరకెక్కించనున్నారు.

# 5 ఎకరాల్లోపు వారికే రైతు బంధు




హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: రైతు బంధు నిబంధనలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 5 ఎకరాల లోపు వారికే రైతుబంధు ఇవ్వాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. గత ఏడాది వానాకాలం లెక్కల ప్రకారం 68.99 లక్షల మందికి రైతు బంధు సాయం అందింది. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య 62.34 లక్షలు. 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న..రైతుల సంఖ్య 6.65 లక్షలు ఉన్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. వీరి వద్దే మొత్తం 50 లక్షల ఎకరాలు నివేదికలో పేర్కొన్నాయి. 5 ఎకరాల లోపు వారికి రైతుబంధు ఇవ్వాలంటే ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 15 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు అధికారులు. ఇలా చేస్తే ఏడాదికి రూ.7 వేల కోట్లు ఆదా అవుతాయని ప్రభుత్వ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా రైతు బంధు ఇచ్చిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు చేసింది. కొండలు, గుట్టలకు కూడా కేసీఆర్ రైతు బంధు ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో జరిగిన చిట్ చాట్ లో అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు.తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువు దీరింది.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది.. తమ కష్టాలు తీరుతాయని అనుకున్న రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. దీనికి కారణం రైతు బంధు నిధులు ఇంకా తమ ఖాతాలో జమ కాకపోవడమే. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద ఎకరాకు రూ.15,000 ఆర్థిక సాయాన్ని అందిస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని, ఈ దఫా పాత పద్ధతిలోనే రైతు బంధు ఇస్తామని ప్రకటించింది. అయితే? నెలలు గడుస్తున్నా తమ ఖాతాలో రైతు బంధు సాయం ఇంకా జమ కాకపోవడంతో పెట్టుబడి సాయం కోసం దళారుల దగ్గర అప్పు చేస్తున్నారు. ఇగో పడుతాయి.. అగో పడుతాయి అని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ.. తమ పొట్ట కొట్టిందని వాపోతున్నారు రైతులు. ఇప్పటికే 2 ఎకరాల్లోపు రైతులకు రైతు బంధు నిధులు జమ చేసినట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

# ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యంగా బెదిరింపులు

### ఓ వ్యక్తి ప్రధానిని హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, : తన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ, రైతులు ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. పంటకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)తో పాటు రైతులకు, రైతు కూలీలకు ఫించన్లు, లఖీంపూర్ ఖేరీ బాధితులకు ఆర్థిక సాయం వంటి పలు రకాల డిమాండ్లతో 'ఢిల్లీ చలో' మార్చ్‌కి బయలుదేరారు. ఇదిలా ఉంటే, వీరిని అడ్డుకునేందుకు పోలీసులు, కేంద్ర బలగాలు హర్యానా–ఢిల్లీ సరిహద్దుల్లో మోహరించాయి. నిన్నటి నుంచి ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతోంది. వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్‌లను పోలీసులు ప్రయోగించి వారిని అడ్డుకుంటున్నారు. ఇదిలా ఉంటే తాజాగా రైతుల ఆందోళనలో పాల్గొంటున్న పలువురు వ్యక్తులు ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఓ వ్యక్తి ప్రధానిని హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వివాదాస్పదమయ్యాయి. "గతంలో పంజాబ్ వచ్చిన సమయంలో ప్రధాని మోడీ తప్పించుకున్నారని, ఈ సారి పంజాబ్ వస్తే అతడిని ఎవరూ రక్షించలేరు" అంటూ చేసి వ్యాఖ్యల వైరల్ అయ్యాయి. 2022, జనవరి నెలలో ప్రధాని మోడీ పంజాబ్ పర్యటన సమయంలో ఫిరోజ్‌పూర్ వద్ద భద్రత ఉల్లంఘన జరిగింది. ఓ ఫ్లై ఓవర్‌పై కొన్ని నిమిషాల వరకు ఆయన కాన్వాయ్ అక్కడి నిలిచిపోయింది. పంజాబ్ పోలీసులు సరైన భద్రత కల్పించలేకపోవడంతో నిరసనకారులు ప్రధాని కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఈ ఘటనలో ఆరుగురు పంజాబ్ పోలీసులను సస్పెండ్ చేశారు. రైతులు మొత్తం 12 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందుంచారు. రైతు సంఘం నాయకులు జగ్జీత్ సింగ్ దల్వాల్ మరియు సర్వన్ సింగ్ పంధేర్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ పిలుపునిచ్చాయి. స్వామినాథన్ కమిషన్ నివేదికలో పేర్కొన్న విధంగా అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) హామీ చట్టం తేవాలని డిమాండ్ చేస్తున్నారు. పూర్తి రుణమాఫీ చేయాలని, రైతులకు, రైతు కూలీలకు పింఛన్లు అందించే పథకాన్ని కూడా డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2020ని రద్దు చేయాలని రైతులు కోరారు మరియు 2013 భూసేకరణ చట్టాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 (ఎంజిఎన్ఆర్ఇజిఎ) కింద సంవత్సరానికి 200 రోజుల ఉపాధి మరియు రూ. 700 రోజువారీ వేతనం అందించాలని, వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కూడా రైతులు విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు



### బీఆర్ఎస్‌తో కలిసి పని చేయమని కాంగ్రెస్ చెప్పగలరా?
### అసెంబ్లీ లో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14:తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అయితే.. అసెంబ్లీ లో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు. చేయదు కూడా అని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పని చేశాయి, భవిష్యత్ లోనూ పని చేస్తాయి. కలిసి పని చేయమని చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కోరడం లేదని, గతంలో పీసీసీ అధ్యక్షులుగా సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారన్నారు. సీఎం తో పాటు, మేడిగడ్డ పర్యటన పిక్నిక్ వెళ్ళి లంచ్ చేసి వచ్చారని, కాళేశ్వరం పర్యటన గతంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెళ్లి పర్యటించారన్నారు మహేశ్వర్ రెడ్డి. కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ పరిశీలించి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం కోరితే..48 గంటల్లో కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కి కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు మహేశ్వర్ రెడ్డి.అంతేకాకుండా.. దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ%ొా%? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలన్నారు మహేశ్వర్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ%ొా%? అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు మహేశ్వర్ రెడ్డి. ప్రజల మధ్యపెట్టే మోసపూరిత బడ్జెట్ అని, 2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారన్నారు.

## తాడిపత్రిలో డీజిల్ దొంగ ఎవరో ప్రజలకు తెలియాలి
## ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడిపత్రిలో డీజిల్ దొంగ ఎవరో ప్రజలకు తెలియాలని ఆయన అన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు డీజిల్ బిల్లులు, ప్రస్తుతం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డీజిల్ బిల్లుల వ్యత్యాసం ప్రజలు గమనించాలని కేతిరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలో అలీబాబా 40 దొంగలు ఉన్నారని.. అలీబాబా 40 దొంగల నాయకులు జేసీ ప్రభాకర్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు. మా పార్టీ జెండా కింద ఉండి ఇతర పార్టీకి మద్దతు పలికే వారికి సిగ్గు శరం ఉంటే పార్టీ వదిలి వారి బస్సులను క్లీన్ చేయాలన్నారు. తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తిని తాను కాదన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో ఏ సమస్య వచ్చినా తనకే ఫోను వస్తుందని అంటే తాడిపత్రిలో మున్సిపల్ ఛైర్మన్ లేనట్లే కదా అంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎద్దేవా చేశారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి: కలెక్టర్ అనురాగ్



### బదిలీలు సహజం, సేవలు శాశ్వతం

సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: బదిలీల్లో భాగంగా జిల్లాకు ఇటీవలవచ్చిన పలువురు అధికారులు కలెక్టర్ అనురాగ్ జయంతిని బుధవారం కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్లో కలెక్టర్ ను జిల్లా పౌర సంబంధాల అధికారి(ఏడీ) దశరథంతో కలిసి అదనపు పౌర సంబంధాల అధికారి శారద కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.ప్రభుత్వ పథకాలను సమాచారాన్ని ప్రజలకు చేర్చడంలో ప్రజా స్పందనను ప్రభుత్వానికి చేరవేయడంలో సమాచార శాఖ కీలకం అన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ శాఖల నుండి మీడియా కు అధికారికారిక సమాచారం అందించే ప్రతినిధి సమాచార శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రింట్ ఎలక్ట్రానిక్ సామాజిక మాధ్యమాలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలకు సమాచారం ప్రజలకు చేర్చి ప్రతి ఒక్కరు పథక ఫలాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అంతకుముందు నూతన జెడ్పీ సీఈఓ ఉమారాణి డీపీఓ వీరబుచ్చయ్య డీఆర్డీఓ శేషాద్రిలు కలెక్టర్ అనురాగ్ జయంతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి లను కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. వారిని అభినందించిన కలెక్టర్ విధుల్లో చేరిన ఉద్యోగులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. మెరుగైన సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ×సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు కలెక్టర్ సన్మానంజిల్లాలో జిల్లా ప్రజా సంబంధాల అధికారి గా ఉత్తమ సేవలు అందించి, బదిలీల్లో భాగంగా హైదరాబాద్ వెళ్తున్న ఐ అండ్ పీ ఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ మామిండ్ల దశరథంను కలెక్టర్ అనురాగ్ జయంతి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సన్మానించారు. డీపీఆర్ఓగా దశరథం జిల్లాలో అందించిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో మీడియాలో వచ్చే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చారన్నారు. ఇక్కడ ఏపీఆర్ఓ కొప్పుల రవి పబ్లిసిటీ అసిస్టెంట్ వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బండ్ల గణేష్ కు ఏడాది జైలు శిక్ష

### చెక్ బౌన్స్ కేసులో కీలకతీర్పు



ఒంగోలు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: చెక్ బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేష్ కు ఏడాది జైలు శిక్ష విధించింది. ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో చెక్ బౌన్స్ కేసు విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనల తర్వాత న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.బండ్ల గణేష్ కు ఏడాది జైలు శిక్ష విధించారు. రూ. 95 లక్షల జరిమానా కూడా విధించారు. కోర్టులో విచారణకు బండ్ల గణేష్ స్వయంగా హాజరయ్యారు. తీర్పుపై అప్పీలు చేసుకునేందుకు న్యాయస్థానం నెలరోజుల గడువు కూడా ఇచ్చింది. ముప్పాళ్ల గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వద్ద 2019లో బండ్ల గణేష్ రూ. 95 లక్షలు తీసుకున్నారు. సదరు వ్యక్తికి పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్ పేరుతో బండ్ల గణేష్ చెక్కు ఇచ్చారు. అయితే ఈ చెక్ బౌన్స్ అయ్యింది. ఈ నేపథ్యంలో జెట్టి వెంకటేశ్వర్లు బండ్ల గణేష్ పై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కోర్టును ఆశ్రయించారు. ఈ చెక్ బౌన్స్ కేసుపై ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ చేపట్టారు.

# అసెంబ్లీలో కడియం వర్సెస్ శ్రీధర్ బాబు

### ఆరు గ్యారంటీల కోసం పట్టు





హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణలో అసెంబ్లీసమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. తొలి సమావేశంలోనే అధికార, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శన బాణాలు సంధించుకోగా...బడ్జెట్ సమావేశాల్లో మరింత వాడీగా దాడులు సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఇరుపక్షాలు దూకుడు పెంచాయి.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో నెగ్గిన కాంగ్రెస్ వాటి అమలుపై కనీసం దృష్టి సారించలేదని బీఆర్ఎస్ విమర్శించింది. బడ్జెట్ పై చర్చ సందర్భంగా మాజీ మంత్రి కడియం శ్రీహరి ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు. ఆరు గ్యారెంటీలతోపాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు అమలు చేయాలంటే లక్షా 36వేల కోట్లు కావాలని....కానీ కాంగ్రెస్ అందులో సగం కూడా బడ్జెట్ లో కేటాయించలేదని మండిపడ్డారు. కేవలం 53వేల కోట్లు మాత్రమే కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. శ్రీహరి వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబుకౌంటర్ ఇచ్చారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి పట్టుమని రెండు నెలలు కూడా కాలేదని....అప్పుడే ఎదురుదాడులు, ఉద్యమాలు ప్రారంభిస్తే ఎలా అంటూ చురకలు వేశారు. ఇచ్చిన హామీలపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న శ్రీధర్ బాబు...పథకాలు అమలు చేసేందుక క్షేత్రస్థాయిలో కసరత్తు జరుగుతోందన్నారు. ఇప్పటికే రెండు హామీలు దిగ్విజయంగా అమలు చేశామని గుర్తుచేశారు, మరో రెండు హామీలు త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. కనీసం వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించిందని కడియం శ్రీహరి విమర్శించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నెత్తిపై భస్మాసుర హస్తం పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా బీఆర్ఎస్( ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పదేపదే ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గొప్పలు చెబుతున్నారని...ఇందిరమ్మ రాజ్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఎమర్జెన్సీనే అన్నారు. వెంటనే దీన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు అడ్డుకున్నారు. స్వాతంత్ర్యం ఏర్పడినప్పుడు కనీసం భారత్ లో సూది తయారు చేసే పరిశ్రమలు కూడా లేవని....కానీ నేడు విమానాలు, రాకెట్లు తయారు చేసుకోగలిగే స్థితికి చేరామంటే కాంగ్రెస్ పుణ్యమేనని మండిపడ్డారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా కేవలం తెలంగాణ బడ్జెట్ పైనే మాట్లాడాలని...అంతేకానీ దేశ రాజకీయాలు, గడిచిపోయిన కాలం గురించి ఎందుకు ప్రస్తావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ చర్చ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడు తూ...బడ్జెట్ లెక్కల్లో మాత్రం గత ప్రభుత్వాన్ని పొగుడుతూ ఉందని...కానీబయట మాత్రం తిడుతున్నారని శ్రీహరి అన్నారు. గత ప్రభుత్వ పాలన సరిగ్గా లేకపోతేతెలంగాణ తలసరి ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో అభివృద్ధే జరగకపోతే ఓటాన్ అకౌంట్ బడ్జెటే రూ.2.75 లక్షలు ఎలా పెడతారన్నారు. బడ్జెట్ సమావేశాలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడం లేదని మండిపడిన కడియం...బడ్జెట్‌పై చర్చ జరుగుతుంటే ఆర్థిక మంత్రి గానీ, సీఎం రేవంత్ రెడ్డి కానీ సభలో లేరన్నారు.

అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్: తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. తొలి సమావేశంలోనే అధికార, విపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అధికార పార్టీ నేతల తీరును నిరసిస్తూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చేశారు. నిన్న కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్, సీపీఐ, ఏఐఎం ఎమ్మెల్యేలు సందర్శించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీకి రావాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఆహ్వానించారు. నిన్న మేడిగడ్డ నుంచి కూడా మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే కేసీఆర్ హాజరుకాలేదు. కాగా నేడు అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చకు కోరం లేదని తొలుత బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. 18 మంది మండి సభ్యులు ఉన్నారని మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. 14 మంది మాత్రమే ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రూలింగ్ జారీ చేశారు. బడ్జెట్ చర్చలో బీఆర్ఎస్ తరఫున కడియం శ్రీహరి పాల్గొన్నారు. బడ్జెట్‌పై ఎవరు సమాధానం చెబుతారని కడియం ప్రశ్నించారు.కొన్ని కారణాల వల్ల ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సభకు హాజరుకాలేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. బడ్జెట్ చర్చపై ప్రభుత్వం సీరియస్ గా లేదని స్పష్టమవుతోందని కడియం శ్రీహరి అన్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన, సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ విమర్శలు చేయగా, సీఎం రేవంత్ కౌంటర్ ఇచ్చారు. మంగళవారం నల్గొండ సభలో కేసీఆర్ భాష సరైనదేనా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మనం దాని గురించి చర్చిద్దామా? అంటూ సవాల్ విసిరారు. ఇదేనా తెలంగాణ సంప్రదాయం? అని నిలదీశాడు. గుంతలా పడిపోయిన బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదు. అని నిలదీశాడు. చర్చకు రావాలంటే పారిపోయారంటూ సీఎం రేవంత్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం తీరును నిరసిస్తూ వారు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. కాళేశ్వరం, గోదావరి జలాలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు ఆసక్తి లేదు.. సభ నుంచి ఎప్పుడు వెళ్లిపోతామా? చూస్తున్నారని కాంగ్రెస్ సభ్యులు ఈ సందర్భంగా విమర్శించారు

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.